స్థాపితము 1923 రిజిస్టర్ నెం ఎ.92

# గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

**టర్కీలో జనరల్ ఎన్నికలు**

**వివిధ పార్టీలకు వచ్చిన స్థానాలు**

అంకారా, అక్టో 17

78 సంవత్సరాల వయస్సుగల ఇస్మత్ ఇనొనూ నాయకత్వంలో పనిచేసే రిపబ్లికన్ పీపుల్స్ పార్టీ టర్కీ జాతీయ శాసనసభకు జరిగిన ఎన్నికలలో 180 స్థానాల గెలుచుకుంది. ఈ ఎన్నికలు గత ఆదివారం జరిగాయి.

రాగిప్ గుముస్ పలా నాయకత్వములో పనిచేసే జస్టిస్ పార్టీ 169 స్థానాలను గెలుచుకున్నది. న్యూటర్కీ పార్టీకి 61 స్థానాలు నేషనల్ పార్టీకి 15 స్థానాలు వచ్చాయి. ఇంకా కొన్ని రాష్ట్రాలలో ఓట్ల లెక్కింపు జరుగుచున్నది.

**కాంగోలో క్షణక్షణ పరిణామాలు**

లియోపాల్డు విల్, అక్టోబర్ 17: ఎలిజబెత్ విల్ లోని పోస్టాఫీసు, రేడియో స్టేషన్ మున్నగునవి స్వాధీనపరచడానికి సమితి ఒప్పుకోనందున తన అధీనంలోని 191 మంది సమితి బైరీలను అప్పగించడానికి బోంబే నేడు నిరాకరించాడు. సమితి ప్రతినిధి ఇయారీతో జరిగిన ఒప్పందాన్ని సమితి కేంద్ర కార్యాలయం మన్నించనిదే ఆతడు కాంగో ప్రధాని అదౌలాతో చర్చలకు తన ప్రతినిధుల్ని పంపకపోవచ్చునని కూడా తెలుస్తున్నది. భద్రతా సంఘ తీర్మానానికి విరుద్ధంగా కాంగోలో సమితిసేనా విభాగం వ్యవహరిస్తున్నట్లు రష్యా నేడు సమితిలో ఆరోపించింది. సమితి సేనకై కేటాయించినధనం మరో 2 నాళ్లల్లో ఖతమవుతుందట.

సంపుటి: 14 సంచిక: 272 :: హైదరాబాద్, బుధవారము 18 - 10 - 1961 :: 4 పేజీలు 7 నయాపైసలు

# 'అర్హులైన దరఖాస్తుదారులనే అభ్యర్థులుగా సిఫార్సు చేశాం'

## ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు (శ్రీ పళ్లంరాజు వివరణ

### మొత్తం పేర్లలో 120 సిటింగ్ మెంబర్లు, 21 మంది మహిళలు

హైదరాబాదు, అక్టో 17

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎం. పళ్లంరాజు అధికార పూర్వకంగా నేడు విడుదల చేసిన కాంగ్రెసు అభ్యర్థులజాబితా ప్రకారం 10మంది రాష్ట్రమంత్రులు, 4గురు కేంద్రమంత్రులతో పాటు 103 గురు ప్రస్తుత శాసనసభ్యులు 17 గురు ప్రస్తుత ఎం. పిలకు టికెట్లివ్వడానికి సిఫార్సు చేయబడింది. 63 పేర్ల విషయంలో భిన్నాభిప్రాయాలుండడంతో మెరిట్ ఓటు ప్రకారం సిఫార్సు చేయబడింది. ఏకాభిప్రాయంఉన్న 9 స్థానాలకు ఇద్దరు ముగ్గురు కూడా సూచించబడ్డారు. ఐదు అసెంబ్లీ స్థానాలింకా తేల్చబడలేదు. ఏకగ్రీవంగా సిఫార్సయిన మొత్తం పేర్లలో ఆంధ్రనుండి 6గురు తెలంగాణ నుండి 6 గురు స్త్రీలున్నారు; ఏకాభిప్రాయం కుదరని పేర్లలో ఆంధ్ర నుండి ఇద్దరు తెలంగాణ నుండి 7 గురు స్త్రీలున్నారు.

### శ్రీ పళ్లంరాజు వివరణ

రాష్ట్రానికి చెందిన 3 0 అసెంబ్లీ స్థానాలకు, 42 పార్లమెంటు సీట్లకు ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికలసంఘము ఖరారుచేసిన అభ్యర్థుల జాబితాను ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మల్లిపూడి పళ్ళంరాజు నేడు ఇక్కడ పత్రికలకు విడుదలచేస్తూ ఒకప్రకటన చేశారు-అభ్యర్థుల జాబితాఅధికారయుతంగా విడుదల కాకమునుపే స్థానికముగా వెలువడే ఒకటి రెండు దినపత్రికలు దానిని ప్రచురించటం దురదృష్టకరమని ఆయన తమప్రకటనలో వర్ణించారు.

సాధ్యమైనంతవరకు యువకులకు అవకాశం కల్పించుటతో పాటు పాత సభ్యులకు వృద్ధ కాంగ్రెసు వాదులకు యితరులకు కాంగ్రెసు టికెట్లు యివ్వడానికై తాము ప్రయత్నించినట్లు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు వెల్లడించారు.

వచ్చే జనరలు ఎన్నికలలో రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ, పార్లమెంటు స్థానాలకు కాంగ్రెసు అభ్యర్థుల పోటీ ఉంటుందని, అర్హతకలిగిన అభ్యర్థులనే ఎన్నికలసంఘం సిఫార్సు చేసిందని కాంగ్రెసుఅధ్యక్షులు శ్రీ పళ్ళంరాజు అన్నారు.

**తెనాలి పార్లమెంటు సీటు**

తెనాలి పార్లమెంటు స్థానానికి స్వతంత్రపార్టీ అభ్యర్థిగా పోటీచేస్తున్న ఆచార్య ఎన్.జి. రంగాకు ప్రత్యర్థిగా నిలిచే అభ్యర్థిని గురించి ప్రస్తావించి కాంగ్రెసు టికెట్టుపై పోటీచేయగోరుయే సినిమానటుని తాము పోత్సహించే అవకాశంలేదని ఆయన స్పష్టం చేశారు.

**15 లక్షల ఎన్నికల నిధి**

కాంగ్రెసు ఎన్నికల నిధి సమిత్తం సుమారు 15 లక్షలు వసూలు చేయ సంకల్పించినట్లున్నూ, ఈ సందర్భంలో అభ్యర్థులనుంచి దరఖాస్తు రుసుముల ద్వారా ఒక లక్షరూపాయలను తాము స్వీకరించినట్లున్నూ వీరిసంఖ్యసుమారు 12 వందలు ఉన్నట్లున్నూ ఆయన వివరించారు.

**కొన్ని సీట్లు : ఎంపికలు**

ప్రస్తుత మంత్రిమండలిలో సభ్యులుగా ఉన్న శ్రీయుతులు అల్లూరి సత్యనారాయణరాజు, మందుముల నరసింగ రావు ప్రభృతులకు టికెట్లు ఇవ్వలేదని శాసనసభ సభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు, లోకసభ సభాపతి శ్రీ మాడభూషి అనంతశయనం అయ్యంగార్కు, తదితరులకు టికెట్లు యివ్వబడినాయని శ్రీ పళ్ళంరాజు తెలియజేస్తూ ఆంధ్ర ప్రాంతం నుంచి 194 మంది అసెంబ్లీకి, 28 మంది పార్లమెంటుకు, తెలంగాణా ప్రాంతంనుంచి 106 మంది శాసనసభకు 15 లోకసభకు కాంగ్రెసు అభ్యర్థులుగా పోటీ చేస్తారని ఆయన వివరించారు.

దరఖాస్తుచేయని ఎవరికికూడ ఎన్నికల సంఘం టికెట్లు ఇవ్వలేదని రాష్ట్ర శాసనసభకుపోటీచేస్తానని కేంద్రరక్షణ శాఖ ఉపమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య కోరినందున ఆయనకు పెద్దకూరపాడు అసెంబ్లీనియోజకవర్గాన్ని తాము కేటాయించినట్లున్నూ యీ సందర్భంలో ఎన్నికలసంఘ సభ్యుల్లో ఒకరు ఆకేవణ తెలిపినట్లున్నూ శ్రీ పళ్ళంరాజు చెప్పారు.

**నగరంలోని సీట్లు**

హైద్రాబాద్ నగర పార్లమెంటు స్థానానికి డా॥ మేల్కోటేతోసహా 6 గురు దరఖాస్తులు పెట్టారనీ ఏకాభిప్రాయం కుదరలేదనీ శ్రీ పళ్లంరాజు అన్నారు. ఆ స్థానంలో ప్రస్తుత సభ్యుడు శ్రీ వి నాయకరావు పత్తర్ గట్టి నియోజకవర్గం సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి జి శ్రీమతి మాసుమా బేగంకు, మాజీమంత్రి శ్రీ కె వి. నరసింగరావుకు ఆయన స్వంత నియోజకవర్గమయిన లక్సెట్టిపేట (ఆదిలాబాదుజిల్లా) ను, ప్రస్తుతము శాసనసభ సభ్యురాలుగాఉన్న శ్రీమతి రోడా మిస్త్రీకు జూబిలీహిల్సు నియోజక వర్గాన్ని కేటాయించటం జరిగిందని, లోగడ ఆ నియోజక వర్గంలో జరిగిన ఉపఎన్నికలో ఆమె పోటీచేసి అసెంబ్లీకి ఎన్నికయినారని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు తెలిపారు.

## జాబితా

### తెలంగాణ

మహబూబ్‌నగర్ జిల్లా: శ్రీయుతులు కె. రంగదాసు (కొల్లాపూర్), అచ్యుతరెడ్డి (కొడంగల్), మహమ్మద్ ఇబ్రాహీంఅలీ (మహబూబ్ నగర్), కె. నాగన్న (అచ్చంపేట), రాంచందర్ రావుకళ్యాణి (మక్తల్), కె. జనార్దన్ రెడ్డి (జడ్చర్ల), కృష్ణరాం భూపాల్ (గద్వాల), శ్రీమతి శాంతాబాయి (కల్వకుర్తి.)

హైదరాబాదు, సికిందరాబాదు నగరాలు: శ్రీయుతులు వి. కె. నాయక్ (సుల్తాన్‌బజార్), పండిత నరేంద్రజీ (బేగంబజారు), గోపాల్ రావు ఎర్రోజు (హైకోర్టు), మీర్ మహమ్మద్ అలీఖాన్ (మలక్‌పేట), మహబుద్దీన్ అహమద్ ఖాన్ (యాకూత్‌పూర), కొత్తూరు నీకయ్య గుప్త (ఆసిఫ్‌నగర్), ఎన్.ఆర్. వెంకటేశం, అన్నంవిశ్వనాథరావు (సికిందరాబాదు కంటోన్మెంటు) శ్రీమతి మాసూమా బేగం (పత్తర్ గట్టి).

హైదరాబాదుజిల్లా : శ్రీ మతి రోడామిస్త్రి (జూబిలీహిల్స్), సుమిత్రాదేవి (హైదరాబాద్ తూర్పు), డా॥ లక్ష్మీనరసయ్య (ఇబ్రాహింపట్నం), డా॥ చెన్నారెడ్డి (శాండూర్), కె వి. రంగారెడ్డి (మేడ్చెల్). వి. రామారావు (చేవెళ్ళ), కె జగన్ మోహన్ రెడ్డి (పర్గి), అరిగె రామస్వామి (వికారాబాదు)

మెదక్ జిల్లా: శ్రీయుతులు పి. విరాజేశ్వరరావు (సిద్దిపేట) నరసింహారెడ్డి (రామాయంపేట), కె రాంరెడ్డి లేక పి. రాంచందారెడ్డి(సంగారెడ్డి), సి. జగన్నాథరావు (నర్సాపూర్). అప్పారావు షెట్కార్ (నారాయణ్ ఖేడ్) ఎం బాగారెడ్డి (జహీరాబాద్). భాజా మొయినద్దీన్ (దొమ్మట), ఎన్. కొండల్ రెడ్డి (మెదక్).

నిజామాబాద్ జిల్లా: శ్రీయుతులు గోపాల్ రావు లేక వెంకటరామారెడ్డి (కామారెడ్డి), వి. శ్రీనివాసరెడ్డి (బాన్సువాడ), మాధవరావు దేశపాండే (జుక్కల్), కె వి రెడ్డి(బోధన్), పి. లింబారెడ్డి (బాల్కొండ).

ఆదిలాబాద్ జిల్లా: శ్రీయుతులు పి నర్సారెడ్డి (నిర్మల్), కె వి. నరసింగరావు (లక్సెట్టిపేట), కె.భీంరావు (ఆసిఫాబాద్), కె. రాజమల్లు (చెన్నూర్).

కరీంనగర్ జిల్లా: శ్రీయుతులు పి.వి. నరసింహారావు (మంథని), పి. రాంచంద్రారావు(సుల్తానాబాద్), చొక్కారావు (కరీంనగర్), వి రాజారాం (పెద్దపల్లి). కె నరసింగరావు (సిరిసిల్ల), జి. రాజమల్లు (హుజూరాబాద్). వి. లక్ష్మి కాంతరావు (ఇందూర్తి)

వరంగల్ జిల్లా; శ్రీయుతులు టి. హయగ్రీవాచారి (ధర్మసాగర్) వి. కేశవరెడ్డి (ఘన్పూర్), ఇ. వెంకటరామనర్సయ్య (వరదన్నపేట) ఎన్. రాంచంద్రారెడ్డి (డోర్నకల్), గండి మల్లికార్జునరావు (చిల్లంచెట్ల) గోకా రామలింగం (జనగాం), ఎమ్. వెంకటరాములు (చెన్నూర్), ఎమ్. కృష్ణ (ములుగ్)

ఖమ్మంజిల్లా. శ్రీయుతులు డి. వెంకయ్య (మధిర), వి. సత్యనారాయణరావు (ఇల్లెందు), సి. హెచ్. వెంకటాద్రిలేక శ్రీమతి వాణీరమణారావు (భద్రాచలం), పి. రాంచంద్రయ్య (బూర్గుంపాడు), కె: వెంగళరావు (వేంసూరు), కె వెంకటరాములు (పాల్వంచ), కె.శాంతయ్య (పాలేరు)

నల్గొండ జిల్లా: శ్రీయుతులు కొండాలక్ష్మణ్ (చిన్నకొండూరు), వై. రామనరసయ్య (నారాయణ), ఎడ్ల గోపయ్య (సూర్యాపేట), జి. నారాయణరెడ్డి (పెద్దపూర), పి. రాజరత్నం (దేవరకొండ), టి. లక్ష్మారెడ్డి (భోనగిరి), వి. పురుషోత్తంరెడ్డి (రామన్నపేట), శంకర్ రావు (నల్గొండ), కృష్ణారెడ్డి (మిర్యాలగూడ). గోపాల్ రెడ్డి (నకిరేకల్). ఏ. వాసుదేవరావు (హుజూర్ నగర్)

### ఆంధ్ర జిల్లాలు

శ్రీకాకుళం జిల్లా: శ్రీయుతులు ఉప్పాడరంగా [ఇచ్ఛాపురం]; ఆర్ ఎల్ ఎన్ దొర [పాలకొండ]; ఎల్ లక్ష్మణదాస్ [పాతపట్నం]; పి గున్నయ్య [కొత్తూరు]; ఏ లక్ష్మీనాయుడు [నాగూరు]; వి చంద్రచూడామణి దేవ్ [పార్వతీపురం]; అల్లూరి ఎరుకునాయుడు [పాలూర్]; డి. సూరిదొర [పర్వతపెంట]; వాసిరెడ్డి కృష్ణమూర్తి నాయుడు [బలిజపేట]; పి సంగం నాయుడు [వెంకూరు]; పైడినరసింహప్పారావు [పాలకొండ]; టి పాపారావు [నాగరికటకం]; ఎ తవిటయ్య [శ్రీకాకుళం]; కె పున్నయ్య [పొందూరు]; ముదుండి సత్యనారాయణరాజు [పీరుపల్లి]; పి వీరన్ననాయుడు [నరసన్నపేట]; టి చిరంజీవరావు [షేర్ మొహమ్మద్‌పురం]; అబ్దుల్ రహమాన్ ఖాన్ [బ్రాహ్మణచర్ల]; జి పద్మనాభరావు [సోంపేట.]

విశాఖపట్నం జిల్లా: శ్రీయుతులు కె అప్పుడుదొర [భీమవరం]; టి సన్యాసినాయుడు [గజపతివురం]; జి సూర్యనారాయణ [రామతీర్థం]; భట్టం శ్రీరామమూర్తి [విజయనగరము]; సుంకర సత్యనారాయణ [రేపిడి]; పి విజి రాజు [భీమునిపట్నం]; ఎ వి భాస్కరరావు [విశాఖపట్నం]; కె శ్రీరామమూర్తి[కణితి]; ఇ సత్యనారాయణ [పోడవరం]; ఎ దేవావతారం [బోదం]; జి ధర్మనాయుడు [శృంగవరపుకోట]; డి శ్రీరామమూర్తి [సూడుగుం]; ఎమ్ రాంచంద్రరాజు [కొండకర్ల]; వి సన్యాసి నాయుడు [యలమంచిలి]; ఆర్ ఎస్ సూర్యనారాయణరాజు [నర్సిపట్నం]; ముత్యాల పోతరాజు [పాయకరావుపేట]; దేవూరుకొండల్ రావు [గుడెం]; బుధా అప్పారావు [అనకాపల్లి]; కోట నారాయణదోర [గొల్లుగొండ]; ఎస్ ఆర్ ఎ ఎస్ అప్పలనాయుడు [పరవడ.]

తూర్పు గోదావరి జిల్లా: శ్రీయుతులు చోడి మల్లికార్జునుడు [యల్లవరం]; వి సుబ్బారావు[బూర్గుపాడు]; వి ముత్యాలరావు [జగ్గంపేట]; పి గుర్రాజు [పత్తిపాడు]; వెంకట కృష్ణంరాజ బహద్దుర్ [తుని]; డి భాస్కరరావు [కాకినాడ]; ఆర్ తిరుపతిరావు [కరవ]; ఎన్ వెంకటరావు [రాంచంద్రపురం]; టి లక్ష్మీనారాయణరెడ్డి [అనపర్తి]; ఎస్ వి పట్టాభిరామారావు [పామర్రు]; నయనాల గానేశ్వరరావు [నాగారం]; జి మహాలక్ష్మి [రాజోల్]; ఎమ్ వి ఎస్ సుబ్బారావు [కొత్తపేట]; వల్ల వెంకటరావు [చేయ్యేరు]; కె సూర్యనారాయణ లేక ఎన్ రామభద్రరాజు [అమలాపురం]; పి వీరభద్రరావు [రాజమండ్రి]; వి వి వి సీతారామస్వామి [పిఠాపురం]; మహమ్మద్ ఇస్మాయిల్ [సామర్లకోట]; పి పద్మనాభం [పెద్దాపురం]

పశ్చిమ గోదావరి జిల్లా: శ్రీయుతులు అల్లూరిబాపిరాజు [కొవ్వూరు]; టి వీరరాఘవులు [గోపాలపురం]; పి అప్పారావు [పోలవరం]; ఎస్ బ్రహ్మయ్య [ఏలూరు]; జి చిన కొండయ్య [దెందులూరు]; అల్లూరికృష్ణారావు [తాడేపల్లిగూడెం]; పి పెచ్ ఎస్ వి పి మూర్తిరాజు [పెంటపాడు]; ఎమ్ హరిశ్చంద్రప్రసాద్ [తణుకు]; కె లక్ష్మయ్యనాయుడు [పెనుగొండ]; పి శేషావతారం [నర్సాపూర్]; అర్జే పల్లి సత్యనారాయణమూర్తి [పాలకొల్లు]; దానరిపెరుమాళ్ళు[ఆచంట]; ఎన్ వెంకట రామయ్య [భీమవరం]; జి. రంగరాజు [ఉండి.]

కృష్ణాజిల్లా: శ్రీయుతులు కె అప్పారావు (కైకలూరు); వి అప్పారావు (ముదినేపల్లి); వేముల కూర్మయ్య (గుడివాడ); ఏ కాళేశ్వరరావు (విజయవాడ దక్షిణ); ఎమ్ చిట్టి (విజయవాడ ఉత్తర); గాలేటి వెంకటేశ్వర్లు (జగ్గయ్యపేట); పేట బాపయ్య (తిరువూరు); మేకా రంగయప్పారావు (నూజివీడు); కాకాని వెంకటరత్నం (పుయ్యూరు); పి పమిడేశ్వర్ రావు (మల్లేశ్వరం); కె సోమేశ్వర్ రావు (నిడుమోలు); చెన్నుపాటి రామకోటయ్య (కంకిపాడు); పి. వెంకట సుబ్బయ్య (మైలవరం); బండి తిరుపతయ్య(నందిగామ); కె సూర్యప్రకాశరావు (గన్నవరం.)

గుంటూరు జిల్లా: శ్రీయుతులు అనగాని భగవంతరావు(కుచ్చినపాడు) యాదం చెన్నయ్య (రేపల్లె), కల్లూరి చంద్రమౌళి (వేమూరు), ఆలపాటి వెంకటరామయ్య (తెనాలి), ఎన్. వెంకటరావు (పోనూరు), శ్రీమతి మంథెన సత్యవతి (బాపట్ల), [వగడకోటయ్య (చీరాల), తెమ్మరంగారెడ్డి (మంగళగిరి), చేబ్రోలు హనుమయ్య (గుంటూరు 2), కాసుబ్రహ్మానందరెడ్డి [పిరంగిపురం], కొత వెంకటేశ్వర్లు (గురజాల), శ్రీమతి వి. జయప్రద [వినుకొండ],రామయ్యచౌదరి[నరసారావుపేట], ఆర్. నారపరెడ్డి (ఒంగోలు), జి. సూర్యనారాయణ [పెదకాకాని], వి. అప్పారావు [అద్దంకి], ఎం. నారాయణరావు [పర్చూరు], మేదూరి నాగేశ్వరరావు[పత్తెనపల్లి], ఎన్. వెంకటేశ్వర్లు [మర్రూరు], ఎం. కేశవనాయక్ [మాచెర్ల], ఎమ్. పున్నయ్య చౌధరి [అమ్మనబ్రోలు].

నెల్లూరు జిల్లా: శ్రీయుతులు పి. సుబ్బయ్య [నెల్లూరు]. ఎ సి. సుబ్బారెడ్డి [రాపూరు]. ఎ కృష్ణమ్య[వెంకటగిరి]. వై. పెంచలయ్య [కావలి], ఆర్. దశరథరామారెడ్డి [కోవూర్], ఎం. నానాచాన్ [బుచ్చిరెడ్డిపాలెం],

(చివర పేజీ చూడుడు)

## పెబ్బేరువద్ద దొరికిన లక్షపైబడినిధి

### చేజిక్కించుకొని కొందరు హరిజనుల పరారీ: పోలీసుల చేత పరిశోధనలు

వనపర్తి, అక్టోబరు 17

మహబూబ్‌నగర్ జిల్లాలోని వనపర్తి-పెబ్బేరురోడ్డుపై పెబ్బేరు గ్రామమునకు 2 ఫర్లాంగుల మేరలో మర్రిబావి యేనెపయి గతవారం లక్షరూపాయలకు పైగా విలువచేయు నిధి ఒకటి కొందరుహరిజనులకు, ఒకబోయవాడికి దొరికింది.

నిధి చేజిక్కించుకొన్న హరిజనులు బాలయ్య, ఉత్తన్న, మరొక వ్యక్తి బోయవాడికి కొంత పంచియిచ్చి మిగతా సొమ్ముతో హైదరాబాద్‌నగరానికి పరారయ్యారు. గతగురువారం మధ్యాహ్నం 8-30 గంటల బస్సుకు వనపర్తి నుండి నగరానికి వెళ్ళిన హరిజనులను వెంటాడుటకయి యీవుదంరు తెలిసిన ఒక గ్రామవాసి శుక్రవారం నగరానికి చేరి వారిని కలసి నిజపరిస్థితుల నరయగా 2 లేక మూడు తులాల బంగారంమాత్రం లభించిందని నరికూడ గ్రామంలో నేవుందని, తాము అగరాన్ని చూచు వుద్దేశముతో అచటికి వెళ్లామని చెప్పారట ఈ విషయములో గూడుపుఠానీ జరుగుచుండనే అనుమానం ప్రజలలో మన్నది. కొందరు గ్రామస్థులు అప్పుడే యీ హరిజనులతో కూడబలుకుకున్నట్లు తోస్తున్నది.

పోలీసులకీవిషయం తెలిసినవెంటనే గ్రామానికివెళ్ళి పరిశోధన నారంభించిరి. తత్ఫలితంగా ఒక బోయవాడి దగ్గర విలువైన రత్నాలు పొదగబడిన కొన్ని బంగారు ఆభరణాలు లభించాయి. ఈ ఆభరణాల ఖరీదు కొన్ని వేలుంటుంది. వీటినిబట్టి చూస్తే అసలు నిధి లక్షకుపైగానే విలువ చేస్తుందని పలువురు భావిస్తున్నారు. పోలీసు యింకా తీవ్రపరిశోధన జరుపుచున్నది. అయినా కాంచనాన్ని చూచి కళ్ళు జిగేలుమని పోలీసులుకూడా స్వలాభేచ్ఛాపరులతో పలసిపోయారేమోనను అనుమానాన్ని కొందరు గ్రామస్థులు వెలబుచ్చుచున్నారు.

ఒక హరిజన బాలుడు సీతాఫలము చెట్టునుండి బాల్చాలా అది యేనెలోని ఒక సరికెలో పడిపోయిందనీ. దానిని పొందు ప్రయత్నములో ఆ బాలుడు సరికెలోని నిధినిచూచి తమ పెద్దలకు చెప్పాడని, ఈవిషయం తెలిసినవెంటనే నిధిని చేజిక్కించుకొన్న హరిజనులు ఊ ఉదంతాన్ని ఎరిగిన బోయవాడికి కొంత పంచిఇచ్చి, మిగతాసొమ్ముతో నగరానికి పరారయ్యారని ఒక అనధికారవార్త. పదిపమైనా నిధిస్వలాభపరుల చేతు లోపడకుండా ప్రభుత్వం శ్రద్ధవహించాల్సి ఉంది. నిధి ప్రభుత్వానికి లభిస్తుందా లేక గూడుపుఠానీ అవుతుందా వేచిచూడాలి. (స్వ.వి)

## గిందుర్తి గ్రామస్తుని స్థల వితరణ

### ఆరోగ్యకేంద్ర నిర్మాణానికి

తాండూరు, అక్టో 17

హైదరాబాదు జిల్లా కలెక్టరు ఇటీవల తాండూరు పంచాయతీ సమితి ప్రాంతంలో పర్యటించిన సందర్భంలో గిందుర్తి ని సందర్శించారు. అగ్రామంలో భూమి తగాయిదా మూలముగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శాలుకు భవనం నిర్మాణం నిలిచిపోయింది. ఈ నీవేశస్థలం ఆ గ్రామ వాస్తవ్యుడు శ్రీరామలింగారెడ్డిది. కలెక్టరు విజ్ఞప్తిని పురస్కరించుకొని శ్రీ రామలింగారెడ్డి ఆస్థలాన్ని దానం చేయడానికి సమ్మతించారు. ఈ వితరణ ద్వారా ఆయనతన గ్రామస్థులకు వైద్య సదుపాయాలు కల్పించిన వారయ్యారు.

## బీహార్ వరదబాధితులకు ఒకలక్ష

### ప్రధానమంత్రి సహాయతానిధి నుండి విరాళం

న్యూఢిల్లీ, అక్టో 17

బిహార్ వరద ప్రాంతాలకు ప్రధానమంత్రి సహాయతా నిధినుండి మరో లక్ష రూపాయలను ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ విరాళ మిచ్చారు. దీనితో నిధినుండి బిహార్ వరదబాధితులకు యిచ్చిన మొత్తము 1,75,000 అయింది

## పాట్నాలో జరుపబడే కాంగ్రెస్ మహాసభలు

### ఆపి వానిపై జరిపే వ్యయాన్ని బిహారు వరద బాధితుల కివ్వాలని విజ్ఞప్తి

పాట్నా, అక్టో 17

వచ్చే జనవరిలో పాట్నాలో జరుపబోయే కాంగ్రెసు వార్షిక మహాసభలను వాయిదా వేసి ఆ సభలపై జరిగే ఖర్చును బిహార్ వరద బాధితుల సహాయార్థం ఇవ్వాలని బిహార్ రాష్ట్ర యువజన సంఘేమ సంఘ అధ్యక్షులు శ్రీ జె. ఎన్. చౌబే కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నీలం సంజీవ రెడ్డికి ఒక విజ్ఞప్తి చేశారు.

బిహార్‌లో వచ్చిన వరదలు అధిక వర్షాలవల్ల కలిగిన నష్టం చరిత్రలోనే ఎన్నడూ కనీ వినీ ఎరుగనట్టివని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనీలంసంజీవ రెడ్డి ఈప్రాంతాల పర్యటించి ప్రకృతి విపర్యాసాలవల్ల కల్గిన ఈ నష్టాన్ని ప్రజల దృష్టిలను గమనించాలని కల్గిన నష్టాన్ని మదింపుచేయాలని ఎ.ఐ.సి.సి. ఈప్రాంతాలవారి సహాయార్థం నిధిని సేకరించవలెనని ఆదేశించాలని కోరారు. 1934 లో బిహార్ లో భూకంపంవచ్చినప్పుడు వివిధరాష్ట్రాల కాంగ్రెస్‌కమిటీలు సహాయార్థం విరాళాలు ప్రోగుచేసినట్టు ఇప్పుడు గూడా ప్రదేశ్ కాంగ్రెస్‌కమిటీలు ఇట్టి సహాయతా కార్యక్రమానికి పూనుకోవాలని శ్రీ చౌబే కోరారు. అప్పటి భూకంపంకన్నా ఇప్పుడు బిహార్ అధికనష్టానికి కష్టానికు గురైందని వ్యాఖ్యానించారు.

## దసరా మరియు దీపావళికి

గొప్ప స్టాకువచ్చినది.

అన్నిరకముల చీరెలు, ఇతర దుస్తులు

కొత్తరఖముల పిల్లు మరియు చేనేత చీరలకు
నీలకంఠం వర్తములు
బట్టల దుకాణం
ESTD. 1914
సుల్తాన్ బజారు, హైద్రాబాద్. ఆంధ్ర ఫోన్: 4907

బట్టల మిల్లులకు శక్తి

మిల్లులు నడిచేందుకూ, హెచ్చవుతోన్న బట్టల మిల్లుల అవసరాలకు సరిపడేందుకూ విశ్వాసనీయమైన శక్తి మూలము.

జ్యోతి వారు మిల్లులలోని ప్రతియొక్క మిషను ప్రత్యేక అవసరాలకు సరిపోయే బట్లు టెక్స్‌టైల్ మోటర్లను నిర్మిస్తున్నారు.

జ్యోతి టెక్స్‌టైల్ మోటర్ల ప్రత్యేకతలు:
. మిషన్‌యొక్క పనికి సరిపోయే టార్క్-స్పీడ్ ప్రత్యేకతలు . గట్టి, సుదృఢమైన నిర్మాణం . సంపూర్ణిగా కప్పివేయు ఫ్రేము . డైనామో రోలరు . లుబ్రికేటింగు కొరకు ప్రత్యేకమైన "ఆయిల్-స్విచ్" ఏర్పాట్లు

Quality is our Creed

జ్యోతి కాలర్-ఎమాగ్ లిమిటెడ్
బరోడా.3

ఇండియన్ కమర్షియల్ కంపెనీ ప్రయివేట్ లిమిటెడ్.
141, రాష్ట్రపతిరోడ్, సికిందరాబాద్. ఫోన్: 72533.

గ్రామ్స్: ఎగ్జిబిషన్. ఫోన్: 4558

22 అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనం

హైదరాబాద్. (ఆం. ప్ర)

1962 జనవరి 1 నుండి ఫిబ్రవరి 10 వరకు

వెయ్యి దుకాణములకు పైగా గల మహత్తర బహుళార సాధక ప్రదర్శనము.

80 లక్షల రూపాయల వ్యాపారము గలదు

ఇది కాక ఇతర విశేషములు: కళాకారుల ఉత్తమ కళానైపుణ్యపు బహుమతి అవకాశములు గలవు.

వివరములకు సంప్రదించండి:

గౌరవ కార్యదర్శి

ఎగ్జిబిషన్ సొసైటి. హైద్రాబాద్.

## ఆధ్యాత్మిక విశ్వాసం-పునరుజ్జీవనం

ప్రసంగాల జాతీయ కార్యక్రమం

న్యూఢిల్లీ, అక్టో 17

ప్రసంగాల జాతీయ కార్యక్రమంలో ఆధ్యాత్మిక విశ్వాసం- పునరుజ్జీవనం అనే శీర్షికపై వరుస ప్రసంగాలు ఆకాశవాణి నుండి ప్రసారం చేస్తారు.

వీటిలో మొదటిది ఆచార్య ఎన్. జి. డాంగ్లేగారి "ఆధ్యాత్మికవిశ్వాసంలో సంగిగ్ధ పరిస్థితి-ఒక వివరణ" అనే పేరుగల ప్రసంగం. ఇది అక్టోబరు 18వ తేదీన ప్రసారం అవుతుంది. ఈ వరుస ప్రసంగాలలో రెండవది శ్రీ కె.ఆర్. రామనాథన్ గారి "ఆధ్యాత్మిక విశ్వాసము-శాస్త్రీయ సత్యం" అనే పేరుగల ప్రసంగం. ఇది అక్టోబరు 25వ తేదీన ప్రసారమవుతుంది. అటు తర్వాత నవంబరు 1వ తేదీన ప్రొఫెసరు ఎ.ఆర్. వాడియాగారి "ఆధ్యాత్మికవిశ్వాసం- సాంఘికాభివృద్ధి" అన్న ప్రసంగం; నవంబరు 15వ తేదీన ప్రొఫెసరు జి.సి. చటర్జీగారి "ఆధ్యాత్మిక విశ్వాసం-శాస్త్రీయ దృక్పథం" అన్న ప్రసంగం ప్రసారమవుతాయి. వీటిలో చివరిది ప్రొఫెసరు టి.ఎమ్.పి. మహాదేవన్ గారిది. ఆయన "ఆధ్యాత్మిక విశ్వాసం-మానవుని వ్యక్తిత్వ స్ఫూర్తి" అనే విషయమై ప్రసంగిస్తారు. ఈ ప్రసంగం నవంబరు 22వ తేదీన ప్రసారమవుతుంది.

## ఆంధ్రప్రదేశ్ కన్నడ సాహిత్య పరిషత్

డాక్టర్ జి.ఎస్. మేల్కోటే అధ్యక్షతన యేర్పాటు

హైదరాబాద్, అక్టో 17

"ఆంధ్రప్రదేశ్ కన్నడ సాహిత్య పరిషత్తు"ను యేర్పాటు చేయుటకు మొన్ననిచటసమాప్తమైనప్రథమఆంధ్రప్రదేశ్ కన్నడ సాహిత్యసమ్మేళనము తీర్మానించింది. కన్నడిగుల, ఆంధ్రుల భాషా, సాంస్కృతిక సంబంధాలను గట్టిపరచుట, ఆంధ్రప్రదేశ్ వివిధ ప్రాంతాల్లోని కన్నడిగుల సాంస్కృతిక కార్యక్రమాలపాలనాభివృద్ధి పరచుట రాష్ట్రంలో కన్నడిగులేకాక ఆంధ్రులుకూడ కన్నడ భాషాధ్యయనం చేయుటకు ప్రోత్సాహమిచ్చుట యీ పరిషత్తు ప్రధానాశయాలు.

ఉస్మానియా విశ్వవిద్యాలయ కన్నడ శాఖ మాజీ అధ్యక్షులు ప్రొ॥ డి.కె. భీంసేన్ రావు అధ్యక్షత వహించిన యీ రెండు రోజుల సమ్మేళనానికి మొన్న రాష్ట్ర విద్యామంత్రి శ్రీ ఎస్.బి.పి. పట్టాభిరామారావు ప్రారంభోత్సవం జరిపారు. పరిషత్ అధ్యక్షులుగ డా॥ జి.ఎస్. మేల్కోటే ఎన్నుకోబడినారు. ఉపాధ్యక్షులుగా ఎన్నుకోబడిన ముగ్గురిలో ప్రొ॥ వి.కె. గోకక్ ఒకరు.

తెలుగు, కన్నడ లిపులకు ఒకే లిపిని ప్రవేశపెట్టుటకు ప్రభుత్వంచేయుచున్న ప్రయత్నాన్ని యీ సమ్మేళనంప్రశంసించింది. కన్నడిగులచే నడపబడుచున్న సంస్థలకు ప్రభుత్వమిస్తున్న సహాయానికి కూడ యీ సమ్మేళనం హర్షాన్ని ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్ లో కన్నడిగులు బహుళ సంఖ్యలో నున్న విషయాన్ని గమనించి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీలో కన్నడిగులకు ప్రాతినిధ్యం కలిగించాలని యిందుకోరబడింది. కన్నడ ఉపాధ్యాయుల శిక్షణా పాఠశాలనుకూడ యేర్పాటు చేయాలని అభ్యర్థించనైనది.

## ప్రధాని సహాయతానిధికి రు. 59 వేలు

పశ్చిమ జర్మన్ రాయబారిచే విరాళం

న్యూఢిల్లీ, అక్టో 17

భారత దేశంలోని పశ్చిమ జర్మనీ రాయబారి శ్రీ జార్జి ఫర్డినాండ్ డక్విట్జు నిన్న ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూను కలిసి ప్రధాన మంత్రి సహాయతా నిధికి 60 వేల మార్కుల విరాళమును చెక్కురూపంలో అందజేశారు. 60 వేల మార్కులు రు. 59 వేలకు సమానము. జార్జి ఫర్డినాండ్ ప్రధానిని విదేశీయాంగ మంత్రిత్వ కార్యాలయంలో కలిశారు.

దసరా ఆకర్షణ
ప్రత్యేక ఉదయపు ఆటలు:
విజయ పిక్చర్స్
మాయాబజారు
(తెలుగు)
తాళ్ళ నాగేశ్వరరావు, సావిత్రి, ఎన్. టి. రామారావు.
ప్రభాత్-హైద్రాబాద్.

శ్లో॥ సం॥ ఆశ్వయుజ శు॥ నవమి రా॥ 7-6 శ్రవణం రా॥ 1-32 ఉ॥ 6-33 మొ॥ 8-3 వరకు తె॥ వ॥ 5-5 నుండి
మహానవమి
(శాలివాహన శకము: 2[illegible] 7.1883)
18-10-1961 బుధవారము

"అనిల ముఖదోషములను సత్త్వాది గుణ వికారముల జాగరంబునఁ గలుగునట్టి తోఁపు బెరయంగఁ గలయయి తోఁచు నది శుభాశుభములకు సూచక మనియుఁ గలదు."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక
ఫోన్. నెం. 35280
18 అక్టోబర్ 1961
బుధ వారము

## ఉత్తర భారతములో వరదల బీభత్సము

—)—

ఈ సంవత్సరము ఉద్ధృతముగా పడుచున్న భారీవర్షముల వలన మన దేశములోని పెక్కు భాగములకు విపరీతమైన నష్టము సంభవించుచున్నది. మానవాతీతమైన ప్రకృతి యీ సంవత్సరము ప్రళయరూపము ధరించి అపారమైన ధన, ప్రాణనష్టములకు కారణభూతమగుచున్నది. దక్షిణభారత దేశములో కొద్ది రోజుల క్రిందటనే నదులు ఉప్పొంగి వరదల వలన తీరని నష్టమువాటిల్లినది. మహారాష్ట్ర ప్రదేశ్ లో వరదలవలన పూనా నగరమునకు కలిగిన ఘోరమైన ప్రమాదమును, అచ్చట యేర్పడిన విషాదకర పరిస్థితులను మనము యింకను మరచియే పోలేదు. అప్పుడే బీహారురుండి హృదయమును కదల్చివేసేసెడి వార్తలు వచ్చినవి. బీహారు వరదల వార్తలు అక్కడ జలప్రళయము వచ్చిన దేమోయను యనుమానమును కలిగించినవి. ఎన్నడు కనివిని యెరుగని బీభత్సము బీహారులో యీ సంవత్సరము వరదల వలన సంభవించినదని భావించవచ్చును.

పత్రికలలో ప్రకటితమైన వార్తల ప్రకారము అయిదారు నూర్ల మంది బీహారు వరదలలో ప్రాణములను కోల్పోయినారు. వరదలలో చిక్కుకొని తల్లి బిడ్డలు, నూతన వధూవరులు దిక్కులేక ప్రాణములను కోల్పోయిన అత్యంత విషాదకరమైన, భయానకమైన దృశ్యములు వరదలవలన యేర్పడిన విపరీతస్థితిని తెలుపుచున్నవి. పల్లెలు, పట్టణములు కొన్ని చాలావరకు యీ వరదలలో కొట్టుకొని పోయినవి. పశువులకు, పంటలకు సంభవించిన నష్టమును యింకను వివరముగా తెలుసుకొనుటకు వీలు యేర్పడలేదనియే చెప్పవచ్చును. వేలాది ప్రజలు నిరాశ్రయులై పోయినారు. వరదలలో చిక్కుకొన్నవారిని రక్షించి, వరదబాధితులకు పునరావాసమును కల్పించి సహాయము చేయుట మొదలగు కార్యక్రమములను బీహారు ప్రభుత్వము చురుకుగా, సత్వరముగా నిర్వహించుచున్నవార్తలు వచ్చుచున్నవి. కేంద్ర ప్రభుత్వముకూడ యెట్టి ఆలస్యము లేకుండా వరదల వలన దెబ్బతిన్న ప్రాంతాలకు సహాయము నందించుచున్నది. ప్రభుత్వము యెంత సహాయ మొనరించినను నదీమతల్లుల ఆగ్రహమునకు గురియయిన వారలకు కలిగిన దుఃఖమును పూర్తిగా తొలగించుట కొంతవరకు జరుగక పోవచ్చును. కొన్ని కుటుంబాలు సంపూర్ణముగా వరదలకు ఆహుతి యైపోయి యుండవచ్చును; కొన్ని కుటుంబములలో కొందరు మిగిలి పోయి తీవ్ర మనస్తాపమును పొందుచుండవచ్చును. శోచనీయమైన పరిణామములకు పాలయిన వారందరికి మా ప్రగాఢ సంతాపమును ప్రకటించుచున్నాము.

ఉత్తర ప్రదేశ్ నుండి కూడ వరదల వార్తలు వచ్చుచున్నవి. గోమతి నదిలో నీటి మట్టము క్షణక్షణమునకు పెరిగి పోవుచున్నది. గోమతి నదిలో వరదలు వచ్చి ఉప్పొంగి పోయినచో లక్నో నగరమునకు తీవ్రమైన ప్రమాదము సంభవించునని అనుమానింపబడుచున్నది. లక్నో పరిసరములలోని చిన్న చిన్న పట్టణములకు, కొన్ని పల్లెలకు యిప్పటికే వరదల వలన ప్రమాదము యేర్పడినది. కొందరు ప్రాణములను కూడ కోల్పోయినటుల తెలియుచున్నది. లక్నో నగర పాలకులు, రాష్ట్రప్రభుత్వ అధికారులు వరదల ప్రమాదమును నివారించుటకు జాగ్రత్తా చర్యలు గైకొనుచున్నటుల ప్రకటించబడినది. ఇప్పటికే నిరాశ్రయులైన వారికి పునరావాసము కల్పించబడుచున్నది. గోమతి పొంగు తగ్గి లక్నోనగరమునకు ప్రమాదము తొలగిపోగలదని ఆశించుచున్నాము.

వరదలవంటి కొన్ని ప్రకృతి విపరీతములవల్ల అపారమైన ధన, ప్రాణ నష్టము సంభవించుటయే గాక మన ప్రణాళికలకు కూడ ఆటంకములు యేర్పడుచున్నవి. వరదలు తగ్గిన వెంటనే కలరా వ్యాధి ప్రబలుచున్నది. కలరా వ్యాధిని అరికట్టుటకు కూడ సత్వర చర్యలు గైకొనవలసి వచ్చుచున్నది. ప్రాణాపాయకరమైన నిర్మించుటవలన వరదలను కొంతవరకు నివారించుటకు వీలగుచున్నది. కేంద్ర, రాష్ట్రప్రభుత్వములు వరదల ప్రమాదముల పరిస్థితిని జాగ్రత్తగా పరిశీలించి దీర్ఘకాలిక పథకము నొకదానిని రూపొందించిన వరదల బీభత్సము తప్పిపోగలదనిఆశించుచున్నాము.

.....

నాగాప్రాంత సరిహద్దులో నాగా విద్రోహి అరెసు

జోర్‌హాట్, అక్టోబ 17

నాగాపర్వత ప్రాంతంనుండి మరో ఇద్దరితోకూడి నాగాప్రాంత సరిహద్దు ప్రాంతములో ప్రవేశించి అచటి గ్రామాల్లో రెవిన్యూ వసూలు చేయుటకు మొదలుపెట్టిన ఒక నాగా విద్రోహిని ఈమధ్య సరిహద్దు భద్రతాదళము అరెస్టు చేసిందని నిన్ననిచటికి అధికారిత్యా తెలియవచ్చింది. వెంటనున్న ఇద్దరు వ్యక్తులు పలాయనము చిత్తగించారట.

— —

పంజాబ్‌నుండి కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపికకు త్రైరాజ్య సభ

చండిగర్, అక్టోబరు 17

పంజాబ్ ప్రదేశ్ కాంగ్రెసు ఎలక్షన్‌కమిటీ రాష్ట్రశాసనసభకు, పార్లమెంటు స్థానాలకు అభ్యర్థుల జాబితాను తయారు చేసేందుకై ముగ్గురు సభ్యులతోకూడిన ఒక సంఘాన్ని నియమించింది. పి.పి.సి.సి. అధ్యక్షులు శ్రీ దర్బారాసింగ్, శ్రీ డబ్ల్యు.ఎస్. బార్లింగే, శ్రీ అక్బర్ అలీఖాన్ ఈ సంఘ సభ్యులుగా నున్నారు తర్వాతి ఇద్దరు పంజాబ్‌కై ఏ.ఐ.సి.సి పరిశీలకులు. ఈమాసాంతమున అభ్యర్థుల తుది జాబితా కేంద్ర ఎన్నికల సంఘానికి సమర్పించబడుతుందట.

## నాసర్ మంత్రివర్గ పునర్ నిర్మాణం

### త్వరలోనే సంభవంకాగల అవకాశం

కైరో, అక్టోబర్ 17

ఈ మధ్య సిరియాలో తిరుగుబాటు వచ్చినపిదప తొలిసారిగా ప్రసిడెంట్ నాసర్ తన మంత్రివర్గంలో ప్రధానమైన మార్పులు తేబోతున్నారు.

నిన్న ఈతనుచేసిన 75 నిముషాల ప్రసంగంలో మంత్రివర్గ పునర్ నిర్మాణము అవసరమని సరియైనవారిని సరైన స్థానాలలో నియమించాల్సిన ఆవశ్యకత గలదన్నారు. తమ ప్రభుత్వం చేసిన కొన్ని పొరబాట్లవల్లనే సిరియాలో తిరుగుబాటు సంభవించిన దని అంగీకరిస్తూ ప్రతి స్త్రీ పురుషుడు జాలజాలికలు విప్లవాత్మకమైన దృక్పథాన్ని అలవరచుకోవాలని కోరారు.

తాను మంత్రి మండలిలో ఎప్పుడు మార్పులు తీసుకొని వచ్చేది నాసర్ తెలుపలేదు. అభిజ్ఞవర్గాలు మాత్రం ఈ వారాంతంలోగా అట్టిది సంభవమని భావించుచున్నాయి.

## సూడాన్ లో అణుపాతాన్నికనిపెట్టే యంత్రాలు

ఖార్టూం, అక్టో 17 (ఏఎన్ఎస్)

అంతర్జాతీయ అణుశక్తి సంస్థ సూడాన్ ప్రభుత్వానికి అణుపాతాన్ని అందులోని ధార్మిక శక్తిని కనిపెట్టే పదిజతల యంత్రాలను సరఫరా చేసింది. సూడాన్ వాతావరణ పరిశోధక శాఖలోని సాంకేతిక విభాగంలో పనిచేసే వారికి లోతించేందుకుఆది ఒక ప్రవీణున్ని కూడా పంపించింది. ఆ యంత్రాల్ని ఎలా ఉపయోగించాలో ఆయన వివరిస్తాడు.

—...

## గుల్జాతీ కమిషన్

బొంబాయి, అక్టో 17

గుల్జాతి అధ్యక్షతన యేర్పాటు చేయబడిన కృష్ణా-గోదావరి కమిషన్ రెండు నదులకు సంబంధంకలిగియున్న 5 రాష్ట్రాల ప్రతినిధులతో నదీ జలాల పంపిణీ విషయమై యీ నెల 19నుండి 21 వరకు బొంబాయిలో సంప్రదింపులు జరుపుతుంది. ఈ సంప్రదింపుల్లో మహారాష్ట్ర, ఆంధ్ర ప్రదేశ్, మధ్య ప్రదేశ్, ఒరిస్సా, మైసూరు రాష్ట్రాల కార్యదర్శులు, ఇంజనీర్లు ఆయా రాష్ట్రాల ప్రతినిధులుగా పాల్గొంటారు.

— —

## సమితి కార్యదర్శికై చేసే ఏర్పాటు

శాశ్వతం కాగల అవకాశం ఉన్నదని స్టీవెన్‌సన్

న్యూయార్క్, అక్టోబర్ 17

డాగ్ హామర్‌షెల్డు మృతివల్ల సమితిలో ఏర్పడిన ఖాళీని భర్తీచేయుటకై ప్రస్తుతం చేయబడే తాత్కాలిక ఏర్పాటు మున్ముందు శాశ్వతంకాగల అవకాశంఉన్నదని ఐక్యరాజ్యసమితిలోని యునైటెడ్ స్టేట్సు ప్రధాన ప్రతినిధి అడ్లాయ్ స్టీవెన్‌సన్ పేర్కొన్నారు.

—...

## ఆల్‌వెదర్ రేవుగా మంగ్లూరు రేవు

తక్షణమే పనిచేపట్టబడుతు దని డాక్టరు సుబ్బరాయన్ వెల్లడి

మంగ్లూర్, అక్టోబరు 17

మంగ్లూరు రేవును ఆల్‌వెదర్ రేవుగా మార్చేపని తక్షణమే చేపట్టబడుతుంది. గత సాయంత్రము మంగుళూర్ మునిసిపాల్టీ జరిపిన సన్మానానికి జవాబిస్తూ డాక్టరు సుబ్బరాయన్ యీ విషయాన్ని తెలిపారు ఈపని కైతృతీయ ప్రణాళికలో రు. 5 కోట్లు కేటాయించబడినవని. అవసరమైతే ఇంకా అధిక మొత్తం మంజూరు చేయబడుతుందని. ట్యూటికార్ను రేవుగూడ 3వ ప్రణాళికా కాలంలో చేపట్టబడుతుందని ఆయన చెప్పారు.

...—

## ముగ్గురు లావోస్ యువరాజులసమావేశం

త్వరగా యేర్పాటు చేయాలని సౌవన్నా అభ్యర్థన

పెకింగ్, అక్టోబరు 17

యువరాజు బోనోం ముగ్గురు యువరాజుల సమావేశ సన్నాహాలను త్వరగా పూర్తిచేయాలని లావోస్ తటస్థ నాయకుడు యువరాజు సౌవన్నాఫోమా అభ్యర్థించారు. లావోస్ రాజు సావాంగ్ ప్రధాన మిశ్రమ ప్రభుత్వాధిపతిగా యువరాజు సౌవన్నఫోమాను నియమించిన వెంటనే ప్రభుత్వాన్ని యేర్పాటు చేయుటకుముందు ముగ్గురు యువరాజుల సమావేశం జరుగుట మిక్కిలి అవసరమని యువరాజు సౌవన్నా యువరాజు బోనోంకు కేబుల్ ద్వారా ఒక సందేశమంపారని లావోస్ రేడియో ప్రకటించింది.

## భారతీయ యుద్ధ పరికరాలపట్ల అరబ్ శ్రద్ధ

కొత్తఢిల్లీ, అక్టో 17

ప్రెసిడెంట్ నాజర్ త్వరలోనే భారతదేశంనుంచి మిలిటరీ వాళ్లు ఉపయోగించే ఆయుధాల్ని కొంటాడా? అరబ్ రిపబ్లిక్ యొక్క సాయుధసైన్యాల కమాండర్ ఇన్-ఛీఫ్ జనవరిలో ఇక్కడికి అధికారికమయిన సందర్శన చేసేందుకు వస్తూండడం వల్ల యిది సాధ్యం కావచ్చునని అనుకుంటున్నారు. యుద్ధసామగ్రిని తయారు చేసే కర్మాగారాలను సందర్శించేందుకు భారతదేశములో పదిరోజుల పాటు ప్రెసిడెంట్ నాజర్ యొక్క విశ్వాసానికి పాత్రుడయిన లెఫ్టినెంట్ ఫీల్డుమార్షల్ అమర్ ఉంటారు ఈయనకు కొన్ని పారిశ్రామిక కేంద్రాలు కూడా చూపిస్తారు. జనవరి 26వతేదీ రిపబ్లిక్ దినోత్సవాలలో కొత్తఢిల్లీలో ఈయన భారత ప్రభుత్వానికి అతిథిగా ఉంటారు. భారత దేశము దాదాపు 50 వివిధరకాల సైనికాయుధాలు ఉత్పత్తిచేస్తుంది. ఆయుధాలను విరివిగా ఉత్పత్తి చెయ్యాలనే శ్రీ కృష్ణమీనన్ పథకం లాభదాయకముగా ఉంది. ప్రస్తుతం సంయుక్త అరబ్ రిపబ్లిక్, ఇండోనీషియా, ఆఫ్‌గనిస్తాన్, బర్మాదేశాలకు ఎగుమతి చేసేందుకు భారతదేశం ఆయుధాల్ని కలిగిఉంది గయిడెడ్ మిసైల్స్, రాకెట్లు మన దేశములో ఎలా ఉత్పత్తి చేయబడుతున్నాయో చూడాలని ఫీల్డు మార్షల్‌కు చాలా సరదా కూడా. రక్షణ ఆయుధాల ఉత్పత్తి చేసే విషయములో సంయుక్త అరబ్ రిపబ్లిక్ అధికారులు అనేక సాంకేతిక విషయాలపైన సమాచారాన్ని యిచ్చి పుచ్చుకోవడానికి సిద్ధముగానే ఉటూ వచ్చారు- (ఏ ఎ-ఎన్-ఎస్.)

...—

## భారత దేశంలో ఖనిజ సంపదభివృద్ధి కృషి

న్యూఢిల్లీ, అక్టో 17

భారత దేశంలో ఖనిజ సంపదభివృద్ధి విషయంలో 1959వ సంవత్సరంలో ప్రశంసనీయమైన కృషి జరిగింది భారత గనుల సమాచార కార్యాలయము ఆ సంవత్సరంలో నిర్వహించిన అన్వేషణ కృషి ఫలితంగా 1200 మిలియను మెట్రికు టన్నుల బొగ్గు 8.41 మిలియను మెట్రిక్ టన్నుల మెగ్నైటు లభించగలవని తేలింది. లెట్రిలో 23.85 మిలియను మెట్రిక్ టన్నుల రాగి ఖనిజం లభించగలదని తేలింది. భారత గనుల సమాచార కార్యాలయం డైరెక్టరు శ్రీ, పౌచ్. ఆర్. దివాన్ తయారుచేసిన "భారత ఖనిజ సమాచార దర్శిని, 1959" అన్న గ్రంథంలో ఆ విషయాలన్నీ పేర్కొనబడ్డాయి. 195[illegible]లో బొగ్గు ఉత్పత్తి 47.83 మిలియను మెట్రికు టన్నులు, ఇనుము ఖనిజం ఉత్పత్తి 7.93 మిలియను మెట్రికు టన్నులు. ఉత్పత్తి అయిన ఖనిజాల విలువ 1958లో 1368 మిలియను రూపాయలుకాగా 1959 లో 1412 మిలియను రూపాయలు. ఉక్కు, అల్యూమినియం పరిశ్రమలు బాగా అభివృద్ధిచెందినందువల్లలోహాల ఉత్పత్తి కూడా పెరిగింది ప్రభుత్వ రంగంలోమూడు ఉక్కు ఫ్యాక్టరీలు, హీరాకుడ్‌లో అల్యూమినియం ఫ్యాక్టరీ నెలకొల్పబడ్డాయి- బొంబాయి రాష్ట్రంలోని తలోజాలో ఫెర్రో-మేంగనీస్ ఫ్యాక్టరీ నెలకొల్పబడింది. 1959లో 470మిలియను రు. లు విలువగల ఖనిజాలు ఎగుమతి అయ్యాయి.

— — —

## ఇండియాలోని వరదదెబ్బతిన్న స్థలాలు

యు. ఎస్. పాలపొడి సహాయం

న్యూఢిల్లీ, అక్టోబరు 17

భారతదేశములో వరదదెబ్బతిన్న ప్రాంతాల సహాయార్థము 2.5 మిలియన్ పౌండ్ల పాలపొడిని యునైటెడ్ స్టేట్స్ విరాళముగా ఇస్తున్న సందర్భముగా ఇచ్చట ఒక కార్యక్రమము ఏర్పరచబడింది.

ఈ విరాళాన్ని భారతప్రభుత్వ ప్రధాన కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ అందుకున్నారు.

...—

## సమితి సహాయ కార్యదర్శివర్గం

న్యూయార్క్, అక్టో 17

ఐక్యరాజ్యసమితికి కొత్తగా నియమింపబడే తాత్కాలిక కార్యదర్శికి నియమింపబడే సహాయ కార్యదర్శులలో పశ్చిమ ఐరోపా ప్రతినిధి ఒకరిని తీసుకోవాలని తాము పట్టుబడుతున్నటుల సమితిలోని అమెరికన్ ప్రతినిధి వర్గంవారు పేర్కొన్నారు.

## హెచ్చరికతో పద్మనాభన్ విడుదల

పరువు నష్టం కేసులో అడిషనల్ సెషన్స్‌జడ్జి తీర్పు

హైదరాబాద్, అక్టో 17

ఫ్లాష్ ప్రచురణల సంపాదకుడు శ్రీ ఇ.వి. పద్మనాభన్ మునగర ప్రధానమేజిస్ట్రేట్ అడిషనల్ సెషన్స్ జడ్జి శ్రీ వి. భాస్కరరాజు మొదటి తప్పిదము క్రింద అయనచేసినదోషాన్ని క్షమించి హెచ్చరికతో నిన్న విడుదల చేశారు. 500, 501, 502 నిబంధనల క్రింద పరువునష్టం వాటిల్లే వార్తలను శ్రీ పద్మనాభన్ ప్రచురించి నేరంచేశాడన్న అభిప్రాయాన్ని జడ్జి శ్రీ భాస్కరరాజు వ్యక్తం చేశారు.

### ప్రాసిక్యూషన్ కథనం

విద్యుచ్ఛక్తిశాఖ మాజీ ఛీఫ్ ఇంజినీర్ కీ॥ శే॥ బి. సోమయాజులుపై 5 అరోపణలు చేస్తూ పద్మనాభన్ కరపత్రాలను ప్రచురించాడని వాటిలో సెకండ్ హ్యాండ్ ఫ్రెంచి పోల్స్, జనరేటింగ్ సెట్లు ఖరీదు చేయుటలోను గుణదలవద్ద వున్న భూములను కొనుటలోను అక్రమాలు జరిగాయని అరోపణలు చేశారని ప్రాసిక్యూషన్‌లో పేర్కొనబడినది.

జనరేటింగ్ సెట్లు ఖరీదు చేయుటలోను గరివిడి మాంగనీస్ గనులకు విద్యుత్తును సరఫరాచేయు విషయములోను శ్రీ పద్మనాభన్ తప్పుగా వ్రాశారని సెషన్స్‌జడ్జి పేర్కొన్నారు. అత్యవసరమనిఅంటూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయరాదని ప్రభుత్వానికి ఆయన సూచన చేస్తూ ఈసందర్భములోజనరేటింగ్ సెట్లు ఖరీదుచేయుటలో విద్యుచ్ఛక్తి శాఖకు వాటిల్లిన రూ. 8 లక్షల నష్టమును గురించి ఆయన తమ తీర్పులో ప్రస్తావించారు.

...—

## పుట్టకురుపు నివారణ

మాస్కోలో పరిశోధన

న్యూఢిల్లీ, అక్టోబర్ 17

మాస్కోలోని ఒక వైద్య పరిశోధనాసంస్థలో పుట్టకురుపునుగూర్చి పరిశోధనలుజరుగుతున్నాయి. పుట్టకురుపు కణం పెరుగుతున్నప్పుడు ఎమినో ఏసిడ్స్‌తో కూడిన మాంసకృత్తులు అందులో ఏర్పడుతూ ఉంటాయి పుట్టకురుపు కణాలను "విషపూరితము" చేయడానికి యీ ఎమినో ఏసిడ్స్‌కు ఎపిరైటు అనే విషపదార్థాన్ని చేర్చడము గురించి ప్రయోగాలు జరుగుతున్నాయి. ఈపద్ధతి నమసరించి పరిశోధకులు, పుట్టకురుపు నివారణకు ఔషధాలను కనిపెట్ట గలుగుతారని లియొనిడ్ లారియనోవ్ అనే సోవియటు శాస్త్రవేత్త అభిప్రాయ పడుతున్నారు.

శస్త్ర వైద్యులకు సహాయకారి

ఆపరేషన్లు జరుగుతున్నప్పుడు మనిషి శరీరములో జరిగే ప్రక్రియలను నమోదుచేసే రేడియో ఎలక్ట్రానిక్ సర్జికల్ పోలిగ్రాఫ్‌లు డెనిన్‌గ్రాడులో తయారు చేయబడుతున్నాయి.

శస్త్ర వైద్యుడు, గుండె, ఊపిరితిత్తులు, ఉదరకోశము, రక్తనాళాలు వీనిపై ఆపరేషన్లు చేస్తున్నప్పుడు రోగి పెపరేచరూ, నాడి, ఉచ్ఛ్వాస నిశ్వాసాలను స్పష్టముగా కళ్ళతో చూడడానికి యీపరికరము వీలుకలిగిస్తుంది, గుండె, మెదడు చేసేపనులను కూడా డాక్టరు చూడగలడు; రక్తపు ఒత్తిడి, రక్తముయొక్కపరిస్థితి-వీటిలో కలిగే మార్పులనుకూడా గమనించగలడు.

...—

## త్వరితగతిని అడవుల పెంపకం

విజయవంతమైన క్రొత్తప్రయోగం

మాస్కో, అక్టోబర్ 17

చెట్ల మ్రానులను యిప్పటికంటె రెండు రెట్లు త్వరితగతిని పెంచవచ్చునని ప్రొఫెసర్ బోరిస్ గవ్రిలోవ్ అనే సోవియట్ శాస్త్రవేత్త తెలియజేస్తున్నారు.

ఒక్కొక్క చెట్టుకు ఎంత ఎక్కువ ప్రదేశమవసరమో యీ శాస్త్రవేత్త నిర్ణయించారు. ఈయన పద్ధతిమీద పెంచబడిన 27 ఏళ్ల వయసుగల చెట్లు ఎత్తులోనూ, లావులోనూ యితర పరిస్థితులలో పెరిగిన 50 ఏళ్ళ వయసుగల చెట్లతో సమానముగా వున్నాయి.

అడవులు నాటేటప్పుడు హెక్టరు వక్కంటికి (సుమారు 2 1/2 ఎకరాలు) 10,000 మొక్కలు నాటకూడదు; 2500మంది 3000 మొక్కలు నాటితే చాలునని నిర్ధారణ అయింది. అందువల్ల యీ ప్రదేశములో 1000 లేక 1200 చెట్లు మిగులుతాయి; అనేకేళ్ళ వయసు వచ్చే సరికి సరిసమానముగా విస్తరిస్తాయి. ఈ పద్ధతివల్ల చెట్లకు బాగా నీరు, లవణాలు లభిస్తాయి. సూర్య రశ్మి బాగా తగులుతుంది చెట్లు ఏపుగా అతిత్వరగా పెరుగుతాయి.

ఈ కొత్త పద్ధతిపై అడవులు పెంచడానికై సోవియట్ దేశములో వివిధ ప్రాంతాలలో ప్రయోగిక వనాలు నాటడం జరుగుతుంది.

## అలీఘర్‌లో పాక్ అధికార బృందం

### మత కలహాలవల్ల జరిగిన నష్టం పరిశీలన

అలిఘర్, అక్టోబరు 17

భారతదేశంలోని పాకిస్థాన్ హైకమిషన్‌లోని డిప్యూటి ఎమ్. షఫాఖత్ వాణిజ్య కార్యదర్శి గులామ్ యూసుఫ్‌ఖాన్ ఈ విభాగపు రెండవ కార్యదర్శి జకి ఇక్కడి మొహల్లా మానిక్ చౌక్ పమ్‌షద్ మార్కెట్ తస్వీర్ మహల్ ప్రాంతాల దర్శించి అలీఘర్ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు కల్నల్ బి. పౌచ్. జైదితో సంప్రదించారు.

ఈ పాక్ అధికారుల బృందం వెంట జిల్లా మెజిస్ట్రేట్ పోలీస్ సూపరింటెండెంట్ కలరు.

పాక్ అధికారులు ఈమధ్య ఇచ్చట జరిగిన మతకల్లోలాలలో కల్గినష్టాన్ని పరిశీలించడానికై స్వయముగా పరిస్థితుల అవగాహన చేసుకోవడానికి ఢిల్లీ నుండి వచ్చారు.

ఈకల్లోలాలలో నష్టపడిన కుటుంబంలోని ముగ్గురు సభ్యుల పోగొట్టుకున్న మానిక్ చెంద్‌ను ఈ అధికారుల బృందం కలుసుకోగా తనకు రాష్ట్ర ప్రభుత్వం తగు సహాయాన్ని ఇచ్చిందని ఇంకా కోరవలసిందేమీ లేద తెలిపాడు.

జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం నుండి వచ్చిన మరొకబృందం అనగాఆరాష్ట్ర విద్యామంత్రి జి. ఎమ్. సాదిఖ్ జమ్మూ కాశ్మీర్ ట్రేడ్ కమిషనర్ గులామ్ రసూల్ రోజుగూడా ఈమత కలహాలలో నష్టపడిన పంషేర్ మార్కెట్‌ను తదితర ప్రదేశాలను దర్శించారు.

— —

## అలీఘర్‌లో కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి

మత కలహాలవల్ల జరిగిన నష్టం పరిశీలన

అలీఘర్, అక్టో 17

అఖిల భారత కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి సాదిఖ్ అలీ శ్రీమతి అలీఖ్వాయి ఎం. పి. మిస్ ముకుర్ ముఖర్జీ నిన్న ఇక్కడికి వచ్చారు. వీరు ఇటీవలి మతకలహాలవల్ల జరిగిన నష్టం ఎంతో ఏమాత్రం బాధితులకు సహాయము ఇవ్వాలో పరిశీలించగలరు.

వీరు పమ్‌షద్ మార్కెట్‌ను దర్శించారు.

## భారత పోలీసు శాఖ శతజయంతి ఉత్సవాలు

ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం నుండి ప్రత్యేక కార్యక్రమాలు

హైదరాబాదు, అక్టో 17

భారత పోలీసుశాఖ శత జయంత్యుత్సవాల సందర్భంగా ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం నుండి అనేక ప్రత్యేక కార్యక్రమాలు ప్రసారం కానున్నాయి.

అక్టోబరు 19వతేదీ రాత్రి 7.15నిమిషాలకు ఉర్దూలో శివకుమార్ లాల్ గారి "పోలీసుశాఖ ప్రజలతో సంబంధాలు" అనే పేరుగల ప్రసంగం హైదరాబాద్-ఎ నుంచి ప్రసారమవుతుంది. దానితర్వాత అరోజు రాత్రి 8.04 గంటలకు తెలుగులో హైదరాబాద్ ఎ.బిల నుండి "ప్రజలకు పోలీసువారి సమాధానాలు" అన్న పేరిట ప్రశ్నలు సమాధానాల కార్యక్రమం ఒకటి ప్రసారమవుతుంది. అక్టోబరు 21వతేదీ రాత్రి 9-15గంటలకు శ్రీ ఎల్. జె. విక్టర్ పోలీసుశాఖ శతజయంతి ఉత్సవాల ప్రాధాన్యాన్ని గురించి తెలుగులో ప్రసంగిస్తారు ఈ ప్రసంగాన్ని హైదరాబాద్-బి నుండి కూడా వినవచ్చును. దీనితర్వాత శ్రీ ఎం. కృష్ణమూర్తి గారి "ప్రజాదరణ- సామరస్యం" అనే పేరుగల మరో తెలుగు ప్రసంగంకూడా ప్రసారం చేస్తారు. అక్టోబరు 21వతేదీరాత్రి 7-15 గంటలకు హైదరాబాద్-ఎనుండి ఉర్దూలో అబ్దుస్ సలామ్‌ఖాన్ పోలీసుశాఖ శతజయంతి ఉత్సవాల ప్రాధాన్యం గురించి ప్రసంగిస్తారు. అదే రోజు సాయంత్రము 6 05 గంటలకు ప్రాంతీయవార్తలలోచర్చవ్యాసరచన పోటీల ఫలితాలు ప్రదర్శిస్తారు. అక్టోబరు 22వతేదీరాత్రి 10-15 గంటలకు హైదరాబాద్-ఎ బిల నుండి తెలుగులో యీ శతజయంత్యుత్సవాలకు సంబంధించిన ఒక ప్రత్యేక రేడియో వార్తావాహిని ప్రసార

## హైదరాబాద్ అశోక్ సినిమాలో

1961 అక్టోబర్ 20 నుండి 26 తేదీ వరకు

## సోవియట్ చిత్రప్రదర్శనోత్సవము

జరుపుటకు ఏర్పాట్లు చేయబడుచున్నవి.

1961 అక్టోబర్ 20-21. "ఫార్టీ ఫస్ట్"
సోవోకలర్ "మాస్‌ఫిలిమ్" స్టుడియో
తనవిరోధితో ప్రేమసంబంధము కల్పించుకొన్న బాలిక విషాదగాథ.
అంతర్జాతీయ చిత్రోత్సవములో బహుమతి పొందిన చిత్రం.
తా॥ ఐరోల్డా ఇజ్‌విట్‌స్కాయా
ఒలెగ్‌స్ట్రిజ్ హెనోవ్.

1961 అక్టోబర్ 22 తేదీ: "లైలా-మజ్ను"
సోవోకలర్, తజిక్ ఫిలిమ్ స్టుడియో
చరిత్ర ప్రసిద్ధిగాంచిన ప్రేమికుల గాథ.
తా॥ ఎస్. తర్డియేవ (లైలా)
వి. జురాబీ (మజ్ను)

1961 అక్టోబర్ 23, 24 తేదీలు: "ఫస్టు ఫ్లయిట్ టు ది స్టార్స్"
అంతరిక్షయాత్రి చేసిన ప్రపంచ ప్రథమ వ్యక్తి "యురిగగారిన్ భూప్రదక్షిణ"

1961 అక్టోబర్ 25, 26 తేదీలు: "ఫేట్ ఆఫ్ ఎ మ్యాన్"
మాస్ ఫిలిమ్ స్టుడియో
అంతర్జాతీయ చిత్రోత్సవములో స్వర్ణపతకము బహుమతి పొందిన చిత్రము
అసాధారణశక్తి, నిజాయితీని చిత్రించిన గాథ.
"క్వయెట్ ఫ్లోస్ ది డాన్" రచయిత షోలోఖోవ్ కథ ఆధారముగా తీయబడిన చిత్రం.
దర్శకుడు: ప్రధాన పాత్రధారి: సెర్గిబండార్చుక్.

ఉత్తమ సోవియట్ పార్ట్ ఫిలిమ్స్ చూపబడును.
త్వరగా బుక్ చేసుకోండి! అన్నీ ఇంగ్లీషులో
అర్రేంజింగ్ కమిటీ
నవభారత్ డిస్ట్రిబ్యూటర్స్.
(Interads)



## టెండర్ నోటీసు

రెస్టారెంట్స్ అండ్ సైకిల్ స్టాండ్స్

ఫతేమైదాన్‌లో నవంబర్ 18, 19, 20 తేదీలలో ఎమ్. సి. సి. ఇంగ్లండ్ అండ్ బోర్డ్ ప్రెసిడెంట్స్ XI మధ్య జరుగు క్రికెట్ పందెముల సందర్భమున రెస్టారెంట్స్ అండ్ సైకిల్ స్టాండుల నిర్వహించుటకు టెండర్లు కోరబడుచున్నవి. ఉద్దేశ్యముగల వారు తమ పరతుల తెల్పుచు దరఖాస్తులను 20-10-1961 లోపున అందచేయవలెను.

గౌరవ కార్యదర్శి
హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్,
ఫతేమైదాన్, హైదరాబాద్.



ది నిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్

## టెండరు నోటీసు

పక్కార్‌నగర్‌లోని నిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్‌కు చెందిన వంచదార ఉత్పత్తికి సంబంధించిన యీ దిగువ పనుల నిమిత్తం సీల్డు టెండర్లు కోరబడుతున్నవి:

(1) బాగింగ్ షెడ్‌లో బాగింగ్.
(2) గోదాముల్లో స్టాకింగ్.
(3) లారీలు, వ్యాగన్లలోకి లోడింగ్.
(4) ఇతర రకాల పనులు.

ఆయా పనుల వివరాలు షరతులు నిబంధనలతో కూడిన టెండర్ ఫారంలు ఫతేమైదాన్ రోడ్‌లోగల నిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్ కార్యాలయంలో కార్యాలయం పనిచేసే వేళల్లో రు. 1 చెల్లించి పొందవచ్చును.

1961 అక్టోబరు 20 శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల వరకూ టెండర్లు స్వీకరించబడుతాయి.

(సం) చీఫ్ అకౌంటెంట్

ది నిజాం సుగర్ ఫ్యాక్టరీ ఫతేమైదాన్ రోడ్, హైదరాబాద్.


## ఉరుండీ ప్రధాని హత్యోదంతం

విచారణ జరుపుటకు సంఘాన్ని నియమించాలని ట్రస్టీషిప్ కమిటీ అభ్యర్థన

న్యూయార్కు, అక్టోబరు 17

ఉరుండీ ప్రధాని యువరాజు లూయీ రవాంగ్‌సోరును గత శుక్రవారము హత్యచేసిన విషయమై తక్షణమే విచారణ ప్రారంభించాలని ట్రస్టీషిప్ కమిటీ భారత మరియు ఇతర దేశాల సభ్యుల నిన్న సమితి సమావేశంలో కోరారు హత్యతో బెల్జియం సంబంధము కలిగి యున్నదని గినీ ప్రతినిధి ఆరోపించాడు ఉరుండీప్రధాని హత్యతోనేకాక సమితి కార్యదర్శి. కాంగోలోని సమితి సైనికుల హత్యలతోకూడ బెల్జియమునకు సంబంధముందని, బెల్జియము ధర్మకర్తృత్వ పాలనకలిగియున్న ఉరుండీకివిచారణా సంఘాన్ని యేర్పాటు చేయాలని ట్రస్టీషిప్ కమిటీ కోరింది.

భారతప్రతినిధిశ్రీభోస్లామాట్లాడుచు ఉరుండీప్రధాని హత్యోదంతం మిక్కిలి విచారాన్ని కలిగించిందని, ఉరుండీలో యెంత తొందరగా విచారణ ప్రారంభిస్తే అంతమంచిదని అన్నారు. న్యూజీలాండు, సిలోన్, గినీ తదితర దేశాల ప్రతినిధులుకూడ విచారణాసంఘాన్ని ఏర్పాటు చేయుట సమర్థిస్తూ ఉపన్యసించారు.

## కేరళలో కాంగ్రెసు, పి. ఎస్. పి. ఎన్నికల పొత్తు

త్రివేంద్రం, అక్టోబర్ 17

కేరళ ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గము మరియు కేరళ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ కేరళనుండి వచ్చే జనరల్ ఎన్నికలలో పార్లమెంటు స్థానాలకై చేయుపోటీలో పి.ఎస్.పి తో ఎన్నికల ఒప్పందాన్ని కుదుర్చుకునే విషయమై సమాలోచించింది. కేరళ కాంగ్రెసు రాష్ట్ర పి.ఎస్.పి. కి మూడు పార్లమెంటు స్థానాల ఇవ్వడానికి అంగీకరించినదని కాని పి.ఎస్.పి ఐదుస్థానాలకు పోటీ చేయదలుస్తున్నదని తెలుస్తున్నది.

## బుల్దానా జిల్లాలో 14 వేల ఎకరాల పంట పొలాలకు నష్టం

బుల్దానా, అక్టో 17

ఈ మధ్య సంభవించిన వరదలవల్ల బుల్దానా జిల్లాలో 14 వేల ఎకరాలకు పైగా పంట పొలాలు దెబ్బతిన్నవి. ఒక మలకాపూర్ తహసీలులోనే 2,500 ఎకరాల పంట భూములు నష్టపడినవి. అవసరమగు సహాయకార్యములు అన్నీ తీసుకోబడుచున్నవి. బుల్దానా కలెక్టర్ వరద దెబ్బతగిలిన ప్రాంతాలనన్నిటినీ సందర్శించారు.

## సోవియట్ కమ్యూనిస్టుపార్టీ మహాసభలు

మాస్కో, అక్టో 17

భారత కాలమానప్రకారం నేడు 12-30 నిమిషాలకు సోవియట్ కమ్యూనిస్టుపార్టీ 22వమహాసభప్రారంభమైనది. క్రెమ్లిన్ మైదానంలో క్రొత్తగా నిర్మించబడిన కాంగ్రెస్ హాలులో ఈ సభలు జరుగుతున్నాయి. దీనికి 45 వందల ప్రతినిధులు దాదాపు 500 మంది విదేశాల కమ్యూనిస్టు ప్రముఖులు హాజరవుతున్నారు.

## ఆకాశవాణి

### హైదరాబాదు-ఎ

గురువారం అక్టో 19

401.5 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, నవగ్రహ మంగళ శ్లోకం, 6.35 భక్తిరంజని: దేవీస్తుతి 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె॥ వా॥, 7-15 విజయవాడవలె, 7-45 సంగీత శిక్షణ, 8-00 అం॥వా॥, 8-15 హిం॥వా॥, 8-30 సంగీత పరిచయ కార్యక్రమము, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 స్త్రీ సంసార్ (ఉర్దూ) 1-30 విజయవాడ నుండి రిలే, 1-50 తె॥వా॥, 2-00 హైదరాబాదు బి వలె, 2-10 ఉ॥వా॥, 2-20 హైదరాబాదు బి వలె, 3-00 భువన విజయము నాటిక (విజయవాడనుండి రిలే), 4-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 మరాటీ శ్రోతలకు, 7-00 తె॥వా॥, 7-15 కలం-ఇ-షేర్, 7-30 కళ ద్వారా హేళన ప్రసంగము గోరా శాస్త్రి, 7-45 రాగం, తానం, పల్లవి (మదరాసు నుండి రిలే), 8-30 రేడియో న్యూస్ రీల్, 8-40 విరామ సంగీతం, 8-45 శాస్త్రీయ సంగీత్, 9-00 అం॥వా॥, 9-15 ఉ॥వా॥, 9-30 జాతీయనాటక కార్యక్రమం "మాలిని" (మదరాసు నుండి రిలే), 10-00 వి.వి. శ్రీఖండేకియాల్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

### హైదరాబాద్-బి

49.02 మీ (612) కిలోసై

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (714) కిలోసై

మ॥ 12-30 హైదరాబాదు ఎ వలె, 1-00 తె॥ నటరాజన్, 1-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 వింజమూరివరదరాజ అయ్యంగార్, నేతి శ్రీరామశర్మ: వయొలిన్, వి ఎస్ లక్ష్మీనారాయణన్: మృదంగం, 3-00 హైదరాబాదు ఎ వలె, 4-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె॥వా॥, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎ వలె, 9-00 అం॥వా॥, 9-15 లలిత్ సంగీత్, 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

### విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 భక్తిరంజని, 6-55 ప్రసార విశేషాలు, 7-00 తె॥వా॥, 7-15 అల్లూరు వెంకట శేషయ్య: నాదస్వరం, 7-45 సంగీత శిక్షణ, 8-00 అం॥వా॥, 8-15 హిం॥వా॥ 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 అల్లూరు వెంకట శేషయ్య: నాదస్వరం, 1-30 విశ్వవిద్యాలయాలకు, 1-50 తె॥వా॥, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-00 భువన విజయము నాటక రచన: దామెర రాజగోపాలరావు, 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె॥వా॥, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 ప్రసంగము (హైదరాబాదు నుండి రిలే), 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాస్ నుండి రిలే), 8-30 రేడియో వార్తా చిత్రం, 8-40 వెన్నెలపాటలు, 9-00 అం॥వా॥, 9-15 ఫిల్ము సంగీతం, 9-30 జాతీయనాటక కార్యక్రమం "మాలిని" టాగూర్ నాటిక (మదరాసు నుండి రిలే), 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

.....

## విజయదశమి నాడు ఆర్.టి.సి. బస్సులు నడిచే రూట్లు

హైదరాబాదు, అక్టో 17

విజయదశమి నాడు (ఈనెల 19వ తేదీ) సాయంత్రం 4.30నుంచి రాత్రి 8-30గంటలమధ్యరోడ్డురాకపోకలపై పోలీసుఅధికారులు విధించిన నిబంధనల దృష్ట్యా ఆర్.టి.సి. బస్సులు ఈక్రింద పేర్కొన్న మార్గాలలో నడుస్తాయి:

జంటనగరాలమధ్య 7-8, 8 యం, 7 బి రూట్‌లో నడిచే డబుల్ డెక్కర్లు సింగిల్ డెక్కర్లు కవాడిగూడాలోని "టి" బస్‌స్టాప్‌వద్ద నిలిచిపోతాయి.

ఈబస్సులు సికింద్రాబాదు వరకు పోవు. రాష్ట్రపతిరోడ్ నుంచి సికింద్రాబాదు రైల్వే స్టేషన్ వరకు, అక్కడి నుంచి రాష్ట్రపతి రోడ్డువరకు షటిల్ సర్వీసు బస్సులు నడుపబడుతాయి. సికింద్రాబాదు రైల్వేస్టేషన్ - రామగోపాల్ స్టాచ్యూలమధ్యకూడ షటిల్ బస్సు సర్వీసు నిర్వహించబడుతుంది.

బేగంపేట, బోయినపల్లి, సనత్‌నగర్‌లమధ్య నడిచే బ్రాంచి బస్సులు అన్నీ రాంగోపాల్ స్టాచ్యూవద్దనిలిచిపోతాయి. రాణిగంజ్-మారేడ్‌పల్లి మధ్య తిరిగే బస్సులు రైల్ బజార్ వద్దఆగిపోతాయి. హైదరాబాదునుంచి జిల్లాలకు రాణిగంజు మీదుగా వచ్చిపోయే బస్సులు యథాతథంగానే వయనిస్తాయి.


12 వ సంయుక్త వారం
శ్రీ సారథి స్టూడియోస్ వారి
కలసివుంటే కలదు సుఖం



రీగల్- సికింద్రాబాదు
ఆటలు: 2-30, 6-15, 9-30.
రహత్- ముషీరాబాద్
ఆటలు: 2-00, 6-00, 9-30.
శ్రీనివాస్- వరంగల్.
—నవయుగ విడుదల.


## ఇతరగ్రహాలకు వెళ్ళి తిరిగి రావడం

శాస్త్రజ్ఞులెదుర్కొంటున్న కొత్త సమస్యలు

మాస్కో, అక్టోబరు 17

మానవుడు అంతరిక్షములోకి వెళ్ళడమూ, రోదసీనౌకలో ప్రాణి మనుగడకుగల అవకాశము - వీటి మూలముగా ఇతర గ్రహాలకు ప్రయాణము చేసేరోజు దగ్గరపడిందని ప్రసిద్ధ సోవియట్ శాస్త్రవేత్త వి. లుత్‌స్కీ అన్నారు.

వివిధ రాకెట్లను రూపొందించడమూ, ఉపగ్రహ రోదసీ నౌకలను ఎగురవేయడమే కాకుండా సోవియట్ శాస్త్రజ్ఞులు అంతర్గ్రహ ప్రయాణాలకు సుసాధ్యమూ, అనుకూలమూ అయిన కక్ష్యలను పరిశీలించి నిర్ణయించడముకూడా చేస్తున్నారు. రోదసీ నౌకను ఇరగోళానికి సూటిగా కాకుండా ఒక అండాకృతి కక్ష్యలో పంపినట్లయితే కనీస పు ఇంధనము కర్చుతో ప్రయాణము సాధ్యమవుతుందని పరిశోధనలవల్ల తేలింది. అంగారక గ్రహాన్ని చేరుకునేందుకు అతితీవ్రముగా ముందుకు తోసుకు వెళ్ళాలి కాబట్టి ఇది చాలా లాభము.

ఇంధనము ఖర్చు ఏమాత్రము పెరిగినా ఇతర గ్రహాలకు వెళ్ళేందుకు పట్టేకాలము బాగా తగ్గుతుందని శాస్త్రవేత్తలు అంచనా వేశారు. ప్రతి ఒక్క ప్రయాణానికీ శాస్త్రజ్ఞులు అత్యంత "లాభదాయక"మైనకక్ష్యను ఎంచుకుంటారు.

ఇతర గ్రహాలకు రోదసీ నౌకలు వెళ్ళేమార్గం భూతలంనుండి మాత్రమే ప్రారంభం కానక్కరలేదు. త్సియాల్కోవిస్కీ తెలియజేసినట్లుగా అది మానవ నిర్మిత ఉపగ్రహాలనుండి ప్రారంభము కావచ్చును. ఉదాహరణకు ఈఏడాది ఫిబ్రవరి 12వ సోవియట్ స్వయముచోదిత రాకెట్ ఒక కారికృత్రిమ భూ ఉపగ్రహముపైనుండి శుక్రగ్రహానికి పంపబడింది.

ఇతర గ్రహాలకు రోదసీ యాత్రికులను సుఖతరంగా చేర్చడం, అక్కడ నుండి మళ్ళీ బయలుదేరి, భూమికి తిరిగి తీసుకురావడం— యీసమస్యను సోవియటు శాస్త్రవేత్తలినాడు పరిశీలిస్తున్నారని లుత్‌స్కీ అన్నారు.

# నగర వార్తలు

స్నేహ బృందము కార్యవర్గము "స్నేహ బృందము" సాహిత్య, సాంస్కృతిక సంఘాధ్వర్యమున గత 15 న ఒక సమావేశము జరిగినది. పరస్పర స్నేహాభివృద్ధి, సాహితీ కళారంగములలో సభ్యులసహకారములతో అభివృద్ధికి కృషి సలుపుట, మరియు సభ్యులకు విద్యాదివిషయములయందు సహాయము చేయుట మొదలయినవి యీ సంఘ ముఖ్యోద్దేశాలు.

కార్యవర్గ సభ్యులుగా దిగువవారు ఎన్నుకోబడినారు:

అధ్యక్షులు: శ్రీ బి.వి పూర్ణేశ్వర్, ఉపాధ్యక్షులు: శ్రీ డి. నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి: శ్రీ బి. భీమరాజ్, కార్యదర్శి: శ్రీ బి. జగదీశ్వరరావు, కోశాధికారి: ఎమ్ ఎ. దేవదాస్.

శ్రీ బి. విశ్వనాథం, శ్రీ జి. రాంబాబు, శ్రీ మన్ మోహన్ సహాయ్, శ్రీ పి. యుగంధర్, శ్రీ పి. వి సుందర్ గార్లు కమిటీ సభ్యులుగా నియమింపబడినారు.

## లీప్‌జిగ్ వసంతోత్సవం

భారత దేశంలో తయారయ్యే సరుకుల ప్రదర్శన

న్యూఢిల్లీ, అక్టోబర్ 17

తూర్పు జర్మనీలో 1962 మార్చి 4 నుంచి 18వరకూ జరిగే వసంతోత్సవములో భారత దేశములో పాల్గొంటుంది.

భారతదేశంలో ఉత్పత్తి అయ్యే సరుకులూ, వస్తువులనూగురించి ప్రచారంచేసి, భారతదేశపు సరుకులకు తూర్పుజర్మనీలోనూ, పరిసర ప్రాంతాలలో మార్కెట్లను పెంపొందించడమే యీ ఉత్సవము పాల్గొనడంలో లక్ష్యం.

ఐరోపాలో లీప్‌జిగ్ వసంతోత్సవానికి అత్యంత ప్రాముఖ్యమున్నది. తూర్పుజర్మనీ దిగుమతి వ్యాపారాన్ని గురించి అక్కడే చాలావరకు సంప్రదింపులు జరుగుతూ ఉంటాయి. అందువల్ల, అక్కడికక్కడే వ్యాపారము నికర పరుచుకునేందుకు కూడా ఇది ఒక మంచిఅవకాశం.

ఈ ఉత్సవంలో ప్రదర్శనకు వస్తువుల జాబితాలను కేంద్ర వాణిజ్య, పారిశ్రామిక మంత్రిత్వశాఖకు 1961 నవంబర్ 25వ తేదీలోగా పంపాలి.

...—

## బిహార్ వరదబాధితులకు రాష్ట్ర గవర్నర్ విరాళం

హైదరాబాదు, అక్టో 17

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ (భీమసేన్ సచార్ బిహార్ వరద బాధితుల సహాయార్థం రు. 2 వేల విరాళాన్ని పంపారు.


శివ మహత్తర వారం
కుటుంబపు ప్రతిసభ్యుడు చూడవలసిన చిత్రం
కృష్ణన్ ఛోప్రాస్
చార్ దివారి
తా॥ శశికపూర్, నంద, మన్ మోహన్ కృష్ణ, లీలాచిట్నీస్, బి. థల్లా.
జమ్‌ఖుడ్ మహల్
(పర్‌కండిపల్లి) హైదరాబాద్.
ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥
—జనతా చిత్రావిడుదల.



9 వ వారము
నవకేతన్స్
హమ్ దోనో
తా॥ దేవానంద్, నందా, దేవానంద్, సాధన.
నిర్మాతలు: దేవానంద్
సంగీతం: జయదేవ్
లిబర్టీ- బషీర్‌బాగ్.
ప్రకాష్- మంగల్‌హాట్.
అజంతా- సికింద్రాబాద్.
ఆటలు: 3-15, 6-15, 9-30 గం॥
—శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.



నేటినుండి
ప్రారంభం
శ్రీ ప్రొడక్షన్స్
శాంతి నివాసం
వాగేశ్వరరావు, రాజసులోచన, దేవిక, రేలంగి, కాంతారావు.
సుభాష్
ముషీరాబాద్.
ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥



## ప్రకటన

ఆగ్జిలియరీ నర్సు మిడ్‌వైఫ్ శిక్షణ
ఆంధ్రప్రదేశ్

1962 జనవరి 15 వ తారీఖునుండి ప్రారంభమయ్యే ఆంధ్రప్రదేశ్ ఆక్సిలియరీ నర్సు మిడ్‌వైఫ్ శిక్షణకొరకు స్త్రీ అభ్యర్థినుల వద్దనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. కావలసిన కనీసపు టర్హతలు:
   7 వ తరగతి ఉత్తీర్ణులై యుండవలెను. మెట్రిక్యులేషన్ గానీ, అంతకు సమానమైన పరీక్షగానీ ఉత్తీర్ణులైనవారికి ప్రత్యేకత చూపబడును.
2. వయస్సు: తేది 1-1-1962 నాటికి 17 సం॥లకు తక్కువగాక 30 సం॥లు పైబడని వయస్సు ఉండవలెను.
3. శిక్షణ కాల పరిమితి: రెండు సంవత్సరములు.
4. శిక్షణ కాలములో యివ్వబడు భత్యములు, వగైరాలు:
   భత్యము (స్టయిపెండు) 50 రూ. నెల 1 కి.
5. పాఠములన్నియు ఆంగ్లేయ భాషలోనే నేర్పబడును.
   ఈ క్రిందివివరములుగల దరఖాస్తులు 15-11-61 తేదీ సాయంకాలము 5 గం॥ లోపుగా గవర్నమెంటు మెటర్నిటీ హాస్పిటలు, హైద్రాబాదు సూపరింటెండెంటు వారికి చేరవలెను.
   1. పూర్తి పేరు
   2. వయస్సు, పుట్టిన తేది
   3. ప్యాసైన/చదివి మానివేసిన తరగతి (ఏ భాషలో చదివినది)
   4. జన్మస్థానము.
   5. అవివాహిత/వివాహిత/విడాకులు.
   6. ఉత్తర ప్రత్యుత్తరముల కొరకు మీ పూర్తి విలాసము.
   7. మీ పూర్తి విలాసము వ్రాయబడి, పోస్టేజి బిళ్ళలు అంటించిన కవరు జతచేయబడవలెను.
   8. దరఖాస్తు ఫారములలో అభ్యర్థులు తమ స్వంత యక్షరములతో వ్రాయవలెను.
   9. ఆంగ్లేయ భాష సంపూర్తిగా తెలిసినవారే దరఖాస్తులు పెట్టవలెను.
   10. వివాహితయైన అభ్యర్థినులను స్త్రీనింగుకుతీసికొనినప్పుడు వారు తమ భర్తలనుండి అనుమతి పత్రమును హాస్పిటలు అధికారులకు అందజేయవలెను. విలిచినప్పుడు వారు తమ స్వంత ఖర్చులపై హైద్రాబాదు గవర్నమెంటు మెటర్నిటీ హాస్పిటలులో సెలెక్షన్ కమిటీలో హాజరుకావలెను.

సూపరింటెండెంటు,
గవర్నమెంటు మెటర్నిటీ హాస్పిటలు, హైద్రాబాద్.

పురపాలక సంఘం వరంగల్
## సీల్డు టెండరు నోటీసు

వరంగల్ పట్టణములోని చెత్తను తోలుటకు కంట్రాక్టు పద్ధతిపైన బండ్లను (ఎడ్లు మనుష్యులతో సహా) సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారికి 27-10-1961 తేదిన 3 గంటల వరకు ఆఫీసులో తీసుకొనబడును. టెండరు డిపాజిటు Rupees Thirty only (Rs. 30/-) చెల్లించవలయును. టెండర్లు అదేరోజు సాయంత్రము 4-00 గంటలకు తెరువబడును. యితర వివరములు ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు
పురపాలక సంఘం వరంగల్.



నేడే చూడండి! నేడే చూడండి!
4 వ సంయుక్త వారం!
శరత్‌చంద్రుని "దత్త" నవలను ఆధారంగా చేసుకొని తీసిన ఉత్తమ చిత్రం
అనేకపూరితమైన సంభాషణలు, వీనులవిందైన సంగీతము, మధురమైన పాటలు:
కవితా చిత్ర వారి: వాగ్దానం



తా॥ వాగేశ్వరరావు, కృష్ణకుమారి, రేలంగి, గుమ్మడి, చలం, సూర్యకాంతం, పద్మనాభం మరియు గిరిజ.
రచన, దర్శకత్వం: ఆచార్య ఆత్రేయ.
సంగీతం: పెండ్యాల.
ప్యాలెస్- హైద్రాబాద్
ప్రతిరోజు 3 ఆటలు: 3-00, 6-30 మరియు 9-30 గం॥
రాజేశ్వర్ సికింద్రాబాద్
రామా వరంగల్
ఆటలు: 6-30, 9-30 గం॥
—శ్రీ ఫిలిమ్స్ విడుదల.



నేటి రాత్రి నేటి రాత్రి
ఎన్. ఎస్. ఫిలిమ్స్
బాయ్‌ఫ్రెండ్
తా॥ మధుబాల, మమ్మీకపూర్.
ప్రభాత్ హైద్రాబాద్
కమల్ హైద్రాబాద్
ప్యారడైజ్ సికింద్రాబాద్
నేడు 3 ఆటలు: 3-30, 6-30 మరియు 9-30 గం॥
—విజయ రిలీజ్.





## గీత పారిశ్రామిక సంఘాల సమాఖ్య వార్షిక సభలు

హైదరాబాద్, అక్టో 17

ఆంధ్ర ప్రదేశ్ గీత పారిశ్రామిక సహకార సంఘముల ఫెడరేషన్ లిమిటెడ్ గత వాల్గవ తేదీనాటి బోరు సమావేశంలో నిర్ణయించిన ప్రకారం, ఫెడరేషన్ యొక్క ప్రత్యేక, వార్షిక సర్వసభ్య మహాసభలు యీనెల 29 న సాయంత్రము నాలుగు గంటలకు (రామ్‌కోట్ హైదరాబాదులో) సరోజినీదేవి హాల్‌లో జరుపబడును. యీ సమావేశానికి ప్రతి సంఘము తరపున, ఒక ప్రతినిధిని పంపించవచ్చునని కార్యదర్శి శ్రీ యం. బుచ్చయ్య ఒక పత్రికా ప్రకటన చేశారు.


అక్టోబర్ 18 నుంచి 22 వరకు

ఉ॥ 11-30 గం॥లకు

ప్రత్యేక ఆటలు

ప్రజల కోరికపై

సత్యజిత్‌రాయ్ నిర్మించిన

ఉత్తమ చిత్రం:

పథేర్ పాంచాలి

(తెలుగు)

లిబర్టీ-హైదరాబాద్.

ఫోన్: 2741.


## న్యూయార్కు పత్తి

| | |
|---|---|
| న్యూయార్కు, సెప్టెంబర్ 17 | |
| ప్రారంభం | 34-71 |
| ముగింపు | 34-67 |


రజతోత్సవం చేసుకొన్న మహత్తర చిత్రం

నేడు మధ్యాహ్నం 2-30 గం॥ తిరిగి విడుదల

పద్మశ్రీ వారి:

శ్రీ వేంకటేశ్వరమాహాత్మ్యం

(తెలుగు) బాలాజీ



సాగర్-హైదరాబాద్.

నేడు 8 ఆటలు: 2-00, 5-45 మరియు 9-30.

—ఈస్టుఇండియా విడుదల.



త్వరలో విడుదల

చలనచిత్ర జగత్తులో ఉత్తమస్థాయికి చెందిన మహత్తర చిత్రం.

మంచి కథావస్తువు శ్రావ్యమైన సంగీతం. మనోహరమైన సన్నివేశాలతో ప్రేక్షకులకు వినోదాన్ని అందచేసే చిత్రం.

మంచి చిత్రాలు తీయుటలో రాష్ట్రపతి అవార్డు అందుకొన్న

జూపిటర్ పిక్చర్స్ వారి

శ్రీకన్యకా పరమేశ్వరి

మాహాత్మ్యం (తెలుగు)

తా: శివాజీగణేశన్, పద్మిని, నంబియార్, టి ఆర్. రాజకుమారి, ఎం ఎన్. రాజం.

దర్శకత్వం: ఎ. ఎస్. ఏ. స్వామి.

సంగీతం: ఆర్. సుదర్శనం.

మీ అభిమాన థియేటర్లలో

రామకృష్ణా పిక్చర్స్ వారి విడుదల.

8013-A రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్.

గ్రామ్: "థియేట్స్" ఫోన్ నెం: 78696.



Edited Printed and Published by N Narotham Reddy M. A. forthe Golkonda Publication Ltd. at the Golkonda Printing Press Hyderabad A. P


# కటాంగాపై కాంగో కేంద్ర ప్రభుత్వము ఏచర్యైనా తీసుకోవచ్చు

## సమితి ప్రతినిధి మహ్మద్ ఖైరీ వివరణ

లియోపాల్డువిల్లి, అక్టో 17

కటాంగా అధ్యక్షులు షోంబేతో చేసుకున్న ఒప్పందము లియోపాల్డువిల్లిలోని కేంద్ర ప్రభుత్వ ప్రతిపత్తిని బలపరుస్తున్నదనే తాము భావిస్తున్నట్లు కాంగోలోని సమితి సివిల్ వ్యవహారాల ప్రధానాధికారి మహ్మద్ ఖైరీ అభిప్రాయ పడినారు.

అదికాక షోంబేతో తాము చేసుకున్న ఒప్పందానికి కాంగో కేంద్ర ప్రభుత్వము కట్టుబడి ఉండాల్సిన పని లేదని తమ దేశాన్ని ఐక్యము చేయుటకు ఎట్టి చర్యలైనా తీసుకోవడానికి దానికి అధికారం ఉన్నదని కైరీ వివరించారు. కాంగో కేంద్ర ప్రభుత్వం బాగా సైనిక సంపత్తినికూడ జెట్టుకొని యుద్ధానికి ఆయత్తం కాగలదని కటాంగాకు అట్టి స్వేచ్ఛలేదని అది సమితి అదుపుకింద ఉన్నందున యుద్ధానికి ఆయత్తం కాజాలదని ఈతను అన్నాడు.

## సిరియా ప్రభుత్వాన్ని భారతదేశం గుర్తిస్తుందా?

న్యూఢిల్లీ, అక్టో 17

కొత్తఢిల్లీలోని అధికార వర్గాల వారి అభిప్రాయం సిరియా ప్రభుత్వానికి త్వరలోనే భారతదేశము గుర్తింపు జరగాలని కోరబడుతున్నదని కెయిరోలో ప్రెసిడెంట్ నాజర్ చేసిన ప్రసంగాల విషయం అక్కడి భారత రాయబారి వాటి అర్థమేమిటో అధికారికముగా వివరణతెలుసుకున్నారు. త్వరితముగా సిరియాతో రాయబారాల్ని మార్చుకోవడం మానివేస్తే మాకెయ్యొచ్చుగాని, యీ విషయములో అనవసరంగా ఆలస్యంచేస్తే సిరియాప్రజలు ఉద్రేక పూరితులవడం ఖాయం. ఒక విధత విషయం యేమిటంటే ముఖ్యంగా తిరుగుబాటువలని ఒక ఫలితం డమాస్కస్ మరొకసారి దౌత్య సంబంధాలేర్పరచుకొనే విషయంలో యింకా చాలాడబ్బు ఖర్చుపెట్టాల్సి ఉంటుంది. సిరియా ఈజిప్టుల సమైక్యత జరిగినతర్వాత సంయుక్త అరబ్ రిపబ్లిక్ తాను తీసుకున్న ఆఫీసులోని సామానులు, వస్తువులు తిరిగి యివ్వవచ్చు. యిలాచెయ్యడం వల్ల సుహృద్భావాన్ని సృష్టించుకొని అరబ్‌రిపబ్లిక్ సిరియాలో ఒక కృతజ్ఞతా పూర్వకమయిన స్మృతిని కలిగించుకోగలుగుతుంది (ప ఎ.ఎన్.ఎస్.)

## టాగూర్ నాటికల ప్రదర్శన

న్యూఢిల్లీ, అక్టో 17

నవంబర్ 11 నుండి డిసెంబర్ 10వ తేదీవరకు సంగీత నాటక అకాడమీ టాగూర్ నాటికలను నృత్య నాటికలను ప్రదర్శిస్తుంది.

ఇట్టి కార్యక్రమం దేశ వ్యాప్తంగా జరుపబడుతుంది.


నేడే 3-30 గం.

బ్రహ్మాండమైన విడుదల

అద్భుతమైన సర్కస్ ...సాహస కృత్యాలు అన్నీ మిమ్ములఆశ్చర్య చకితులను చేస్తాయి.

అడవి చిరుతపులులతో ముష్టి యుద్ధం, నీటిలో మొసళ్ళతో పోరాటం, సర్కస్‌లోఅసామాన్య ఫీట్లు, ప్రమాదకరమైన జలపాతం పై ధ్వంసమైన వంతెనపై, మృత్యుముఖంలో యుద్ధం, పౌరుషముతో కూడిన యుద్ధాలు, భయంకర తెగలతో ఒకే ఒక్కని పోరాటం, మీకాశ్చర్యమును గొల్పునట్టి ప్రదర్శనల పరంపర సంగీత, వినోద ప్రియులకు ఆనందాన్నిచ్చు

రేఖా చిత్రా వారి:

ఖిలాడి

తా: రంజన్, జబీన్, తివారి, సుందర్, షమ్మి మరియు జెమినీ సర్కస్‌తో సహా షకీలాబానూ భూపాలీ.

దర్శకత్వం:- బి జె. పటేల్.

సంగీతం:- శార్దూల్ క్వాత్రా.

పాటలు:- ప్రేమ్‌ధావన్.

-:ఒకే పర్యాయం:-

రాయల్ కృష్ణా హైదరాబాద్. హైదరాబాద్.

మనోహర్- సికింద్రాబాద్

3 ఆటలు: 3-30, 6-30, 9-30

—సుధా పిక్చర్స్ విడుదల.


# గ్రామవార్తలు

సంగారెడ్డి వనితామండలిలో కమలకుమారి రూపపట ఆవిష్కరణ

సంగారెడ్డి, అక్టో 17

సంగారెడ్డి మాణిక్య ప్రభు మందిరమున గత నెల 28 న సాయంత్రము 6 గంటలకు వనితా మండలి పతమున కమలకుమారి రూపపట ఆవిష్కరణ పట్టణ మున్సిపలు ప్రసిడెంటు గాదె శంకరయ్య సతీమణి శ్రీమతి రాజేశ్వరమ్మ గావించిరి.

సతీ శ్రీ కృష్ణమాచారి (ఎం. ఎల్. ఏ) నికిమణిశ్రీమతిఇందిరమ్మకార్యక్రమాధ్యక్షతవహించిరి. కమలకుమారి సంగారెడ్డి వనితా మండలికి అర్గనైజరుగావనిచేయుచుండిరి. చాచావు రెండుమాసములక్రిందట ఈమెభర్తచేతకత్తితో పొడవబడి అసువుల బాసినది. దూరదందున్న తల్లిదండ్రులు, బంధువులు వచ్చి చూచుటకు గాను మూడు రోజులు శవము శాపాడబడినది. సంగారెడ్డి పట్టణవాసులు స్త్రీలుఅశ్రుధారలతో శవదహనమగువరకుమూడు రోజులు రామనామ స్మరణ భజనలు గావించిరి.

కమలకుమారి రూపపటఆవిష్కరణ సందర్భమున సంఖ్యాతీతముగా స్త్రీలు అనేకులు పాల్గొని యుండిరి. రూపపట ఆవిష్కరణసమయమున వారిలోనున్న దుఃఖము పొంగి పొరలినది. అశ్రుధారలతో రామనామ స్మరణ గావించిరి. కమలకుమారి గావించిన విధ్యుక్త సేవాధర్మముల గూర్చి కొనియాడిరి; పద్యములను చదివిరి. వారుగావించిన ధర్మాచరణములగూర్చి ఉపన్యసించిరి. రూపపటమునకు పూలు కుంకుమాక్షతలతో నీరాజనములొసగి కన్నీరు నింపిరి.

## జంతుశాస్త్ర, వృక్షశాస్త్ర సర్వే

ఇతోధిక సౌకర్యాలు

న్యూఢిల్లీ, అక్టో 17

దేశంలో వివిధ ప్రాంతాలలోని పుష్పజాతులను గురించి, వృక్ష జాతులనుగురించి పరిశోధన జరిపేందుకు అదనపు స్కాలర్‌షిప్పులూ, సీనియర్ ఫెలోషిప్పులూ ఇవ్వాలని కేంద్ర జీవశాస్త్ర సలహా మండలి శుక్రవారం నాడు ఇక్కడ సమావేశమై సిఫార్సు చేసింది కేంద్ర శాస్త్ర పరిశోధనల సాంస్కృతిక వ్యవహారాల మంత్రి ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ అధ్యక్షత వహించారు.

భారత వృక్ష శాస్త్ర సర్వేశాఖ ప్రధాన కార్యాలయము, జాతీయ వనమూలికోద్యానమూ ఒకే చోట వుండాలన్న సమీక్షా సంఘం సిఫార్సునుకూడా సలహామండలి ఆమోదించింది.

---

జంట నగరాలకు చెందిన మోటారు వర్కర్స్ యూనియన్ వార్షికోత్సవము శ్రీ పండిత వీరభద్రరావు అధ్యక్షతన యీనెల 20 వ తేదీ మధ్యాహ్నం రాజాప్రతాపగిర్జీకోటలో జరుగును. శ్రీ బస్వ మాణయ్య ఎం. ఎల్. ఏ శ్రీ పండిత వందేమాతరము రామచంద్రరావు ఎం. ఎల్. ఏ. మరియు శ్రీ గోవిందాచారి యిత్యాదులు ఈ ఉత్సవములో పాల్గొనెదరు

(1 వ పేజీ తరువాయి)

ఎ. సంజీవరెడ్డి [ఆత్మకూరు], కె రామయ్యచౌదరి, [నందిపాడు], కె. నారాయణస్వామి [దర్శి], డి. వి. రమణారెడ్డి [పోదిలి] పి ఆదిశేషయ్య [గూడూరు], లక్ష్మిరెడ్డి [కనిగిరి] పి హెచ్. రోశయ్య నాయుడు [కొండపి]. ఎన్. చెంచురామనాయుడు [కందుకూరు].

చిత్తూరుజిల్లా: శ్రీయుతులు పలరామరెడ్డి (కాళహస్తి). పి. సింగరయ్య (ఈతుపేరు). పి. నారాయణరెడ్డి (వడమల్పేట) టి. బాలకృష్ణయ్య (సత్యవేడూర్), ఎన్. పి. చెంగల్వరాయ నాయుడు (చెంపంబరి), పి. చిన్నమ్మరెడ్డి (చిత్తూరు), బి. ఎమ్ రామస్వామినాయుడు (కుప్పం). ఆర్. నరసింహారెడ్డి (మదనపల్లి), టి. ఎన్. వెంకటసుబ్బారెడ్డి (తంబళ్ళపల్లి) పి. తిమ్మారెడ్డి (వయాల్పాడు) ఆర్. నాథమునిరెడ్డి (తిరుపతి)

కడపజిల్లా: శ్రీయుతులు వై. ఆదినారాయణరెడ్డి (రాయచోటి) హాట మహమ్మద్‌రహమతుల్లా (కడప) ఆర్ చంద్రటబుల్ రెడ్డి (బాద్దుటూరు), పి. నరసింహారెడ్డి (జమ్ములమడుగు), పి. బసిరెడ్డి (పులివెందల), పి. పార్థసారథి (రాజంపేట). పాలవెంకటసుబ్బయ్య (కోడూరు)

అనంతపురంజిల్లా: శ్రీయుతులు కె. వి. వేమారెడ్డి (నల్లమాడ) గోపాల్ నాయి (కదిరి), సంధా సత్యనారాయణప్ప (ఉరవకొండ) పి. ఆంధోనిరెడ్డి (అనంతపూర్) కల్లూరు సుబ్బారావు (హిందుపూర్) పి. చిదంబరరెడ్డి (పెనుగొండ), శ్రీమతి వి. రుక్మిణిదేవి (మడకసిర)

కర్నూలుజిల్లా: శ్రీయుతులు కె. విజయభాస్కరరెడ్డి (యమ్మిగనూర్) డి. సంజీవయ్య (కడుమూరు), చల్లా రామభూపాల్ రెడ్డి(నందికొట్కూరు) ఎమ్. లక్ష్మికాంతరెడ్డి [ఆలూరు], బి. వి. సుబ్బారెడ్డి [కోయిల్ కుంట్ల]. జానకిరాంరెడ్డి [యెర్రగొండపాలెం] పిడతలరంగారెడ్డి (గిద్దలూరు), కె ఈశ్వరయ్యలేక శ్రీమతి అల్తాఫ్ (కర్నూలు)

ఎమ్ సుబ్బారెడ్డి లేక జి. సి. సుబ్బయ్య లేక పి. ఆంధోనిరెడ్డి (నంద్యాల) శ్రీమతి ఇందిరమ్మలేక కె. ఓబులరెడ్డి (మార్కాపూర్), కె. పి. నర్సప్ప (పత్తికొండ)

## లోకసభ స్థానాలు

తెలంగాణా: శ్రీయుతులు కె. రామేశ్వరరావు (గద్వాల), అహమ్మద్ మొహియుద్దీన్ (సికిందరాబాదు), సంగం లక్ష్మీబాయి (వికారాబాద్), రంగారెడ్డి (నిజామాబాదు), ఎం. ఆర్. కృష్ణ (పెద్దపల్లి పెడ్యూల్డు కులాలు), ఇ. మధుసూదనరావు (మహబూబాబాద్), టి. వెంకటప్పయ్య (ఖమ్మం). కె. వెంకటారావు (నల్గొండ), వి. శాశీరాం (మిర్యాలగూడ)

ఆంధ్రాజిల్లాలు: శ్రీయుతులు బి రాజగోపాలరావు (శ్రీకాకుళం), రావువెంకటగోపాల కృష్ణరంగారావు బహద్దర్ (చీపురుపల్లి). బి.సత్యనారాయణ (పార్వతీపురం- పెడ్యూల్డు తెగలు), డా విజయానంద్ (విశాఖపట్నం), మిస్సుల సూర్యనారాయణమూర్తి (అనకాపల్లి), మచ్చరాజు (నర్సీపట్నం- పెడ్యూల్డు తెగలు). ఎం. తిరమలరావు (కాకినాడ), బి. ఎస్. మూర్తి (అమలాపురం - పెడ్యూల్డు కులాలు), మోతే వేదకుమారి (ఏలూరు), దాట్ల బలరామరాజు (నర్సాపూర్). బి గోపాలరెడ్డి (కావలి), బి. అంజనప్ప (నెల్లూరు- పెడ్యూల్డుకులాలు), ఎం. అనంతశయనమయ్యంగార్ (చిత్తూరు), టి. ఎన్ విశ్వనాథరెడ్డి (రాజంపేట), వి రామిరెడ్డి (కడప), కె. వి. రామకృష్ణారెడ్డి (హిందూపూర్), పి. వెంకటసుబ్బయ్య (కర్నూలు).

## ఏకాభిప్రాయం కుదరని స్థానాలు

ఈ దిగువ స్థానాలకు పి. ఇ. సి. సిఫార్సులు చేసినప్పటికీ ఏకాభిప్రాయము కుదరలేదు.

తెలంగాణా

మహబూబ్‌నగరుజిల్లా: కె. కుముదినీదేవి (వనపర్తి), కె. జయలక్ష్మిదేవమ్మ (ఆత్మకూరు), ఎం. రామోదరరెడ్డి (షాద్‌నగరు), ఇంకా తేలలేదు (నాగర్‌కర్నూలు), సి. రామచంద్రరావు (మాడూరు- పెడ్యూల్డు కులాలు), టి. లక్ష్మీకాంతమ్మ (అలంపూరు); హైదరాబాదు సికిందరాబాదు నగరాలు: కె. ఎస్. నారాయణ (సికిందరాబాదునిటీ), నర్సింగ్ ప్రసాద్ జైస్వాల్ (ముషీరాబాద్); మెదక్‌జిల్లా: ఎస్. లక్ష్మారెడ్డి (ఆందోల్), కె. అంతయ్య (సదాశివపేట), సి. రామచందర్ (గజ్వేల్- పెడ్యూల్డుకులాలు); నిజామాబాదు జిల్లా: ఎం. ఏ రషీద్ (నిజామాబాదు), జి. అరుంధతీదేవి (ఆర్మూరు), టి. సదాలక్ష్మి (ఎల్లారెడ్డి- పెడ్యూల్డు కులాలు); ఆదిలాబాదుజిల్లా: ఎ. ఆశన్న (ఆదిలాబాదు), గోపిడిగంగారెడ్డి (మధోల్), జి. నారాయణరెడ్డి (భోథ్), తేలలేదు (నిర్మూరు), కరీంనగరుజిల్లా: కె లక్ష్మారెడ్డి (చొప్పదుండి), విజయరంగారావు (మెట్పల్లి), పి. శంకరయ్య (మైదారం), ఎ. మోహనరెడ్డి (బుగ్గారం), బి జానకిరాం (నేరెళ్ళ). ఎం. కేశవరెడ్డి (కమలాపూర్). కె. లక్ష్మీవరసింహారావు (జగిత్యాల); వరంగల్‌జిల్లా: మహ్మద్ కమలుద్దీన్ అహ్మద్ (దేవ్యాల), కె. సుదర్శనరెడ్డి (నర్సంపేట). మండశాయిలు (పర్కాల- పెడ్యూల్డు కులాలు), కె. కనకరత్నమ్మ (హనుమకొండ), ఆకెళ్ళ బుచ్చయ్య (వరంగల్), ఖమ్మం: గెల్లా కేశవరావు (ఖమ్మం); నల్గొండ టి. యోజనగాంధి [ఆలేరు].

ఆంధ్ర ప్రాంతం

శ్రీకాకుళం: టి. లక్ష్మీనాయుడు [బొబ్బిలి]. తూర్పుగోదావరి: సి.గంగిశెట్టి [అల్లవరం- పెడ్యూల్డు కులాలు] కె. వీరన్న [కోరుకొండ], గంగి కామయ్య [శాళ్ల రేవు- పెడ్యూల్డు కులాలు]. పశ్చిమగోదావరి; తేలలేదు (అత్తిలి), ఆర్. ఏసుపాదం (చింతలపూడి పెడ్యూలు కులాలు); కృష్ణా: రాళ్ళపల్లి అచ్యుత రామయ్య [బందరు] వై. ఎస్. ఆర్. ప్రసాద్. [అవనిగడ్డ], గుంటూరు: లంకిరెడ్డి లక్ష్మారెడ్డి [దుగ్గిరాల] ఎ ఎస్. చలపతిరావు [గుంటూరు] కొత్త రఘురామయ్య [పెదకూరపాడు], వేముల నాగరత్నమ్మ [సంతనూతలపాడు- పెడ్యూల్డు కులాలు]; నెల్లూరు. పి. వెంకటరెడ్డి [ఉదయగిరి] పి సిద్దయ్య వాయుడు [సూళూరుపేట], వంగల్లు కోదండరామరెడ్డి(సర్వేపల్లి), చిత్తూరు: సైదుల్లాబేగ్ [పీలేరు] తేలలేదు (తావనంపల్లి), తేలలేదు (పుంగనూరు), పి గోపాలరెడ్డి (నగరి), కె. నంజప్ప (పలమనేరు - పెడ్యూల్డు కులాలు); కడప: ఎన్. రాజగోపాలరెడ్డి (లక్కిరెడ్డిపల్లి), బి. రత్నసభాపతి (బద్వేలు), బి రామిరెడ్డి (మైదుకూరు). పి వెంకటరెడ్డి(కమలాపూర్), అనంతపూర్: ఆర్. సుల్తాన్ [రుద్రి] పి.వి. చౌదరి (ధర్మవరం), టి. రామచంద్రారెడ్డి (తాడిపత్రి), చల్లాసుబ్బారాయుడు [పుట్లూరు], బి. వి. బాలప్పరెడ్డి [గోరుట్ల], వి. హనుమప్ప (కళ్యాణ దుర్గం- పెడ్యూల్డుకులాలు), చిన్నప్పిరెడ్డి[రాయదుర్గం]:కర్నూలు: పి ఓ. సత్యనారాయణరాజు (కోస్గి), కె. వెంకటశాస్త్రి (ఫోన్), గుండం వెంకటరెడ్డి [మిడుతూరు], కె. సి. తిమ్మారెడ్డి (ఆదోని), సావిత్రి జయరాజ్ (ఆళ్ళగడ్డ- పెడ్యూల్డుకులాలు).

లోకసభస్థానాలు

తెలంగాణ: జి వెంకటస్వామి [మహబూబ్‌నగర్- పెడ్యూల్డు కులాలు), తేలలేదు[హైదరాబాద్: టి. పి హనుమంతరావు [మెదక్]. పి సి) మాధవరెడ్డి (ఆదిలాబాద్), జె. రమాపతిరావు (కరీంనగర్) తేలలేదు (వరంగల్), ఆంధ్రప్రాంతం; తేలలేదు (రాజమండ్రి). తేలలేదు (గుడివాడ). ఎం. వి. కృష్ణారావు(బందరు) తేలలేదు (గుంటూరు). తేలలేదు (తెనాలి), జి. దాస్ తిరుపతి పెడ్యూల్డుకులాలు). తేలలేదు(అనంతపూర్) ఇ. అయ్యపురెడ్డి (ఆదోని). తేలలేదు (మార్కాపూర్)

తారాగణం: ఎన్. టి. రామారావు, దేవిక, జగ్గయ్య, రేలంగి, రాగిని, గుమ్మడి, గిరిజ.

నేడే మ॥ 2-30 గం॥ అద్భుతమైన విడుదల

దీపక్ మహల్-హైదరాబాద్. & అలంకార్-సికింద్రాబాద్.

రోజూ 3 ఆటలు: 2-30, 6-00 మరియు 9-30 గం॥

రాజరాజేశ్వరి-వరంగల్. రమేశ్-నిజామాబాద్. సిటీ-రాయచూర్. భారత్-కరీంనగర్.